
ఈనాడు నిజామాబాద్

ఆదివారం 27 ఆగస్టు 2017 — 16 పేజీలు

లెక్క..పక్కా



ప్రతిష్ఠాత్మకంగా భూ దస్త్రాల ప్రక్షాళన

సమగ్ర సర్వేకి గ్రామ.. మండల.. జిల్లా స్థాయి కమిటీలు

జిల్లాలో ఇప్పటికే క్షేత్రస్థాయిలో పరిశీలన

భూ వివాదాలకు పరిష్కారం చూపాలి.. దస్త్రాలన్నీ ప్రక్షాళన చేయాలి.. భూముల లెక్కలన్నీ తేల్చాలి.. అధికారులు.. ఎమ్మెల్యేలు పల్లె పల్లెకు వెళ్లాలి.. పొలాలు తిరగాలి.. రైతులతో మాట్లాడాలి పకడ్బందీగా సర్వే చేసి కొలిక్కి తీసుకురావాలని సీఎం కేసీఆర్ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. సెప్టెంబరు 15 నుంచి డిసెంబర్ వరకు మూడు నెలల వ్యవధిలో అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

జిల్లాలో మొత్తం భూ కమతాల సంఖ్య: **2,38,049**

మొత్తం వ్యవసాయ భూమి: **2,68,650** హెక్టార్లు

రైతులు సన్నకారు (హెక్టారులోపు) : **1.62** లక్షలు

చిన్నకారు(రెండు హెక్టార్ల వరకు) : **56,500**

దిగువ మధ్యకారు (నాలుగు హెక్టార్లలోపు) : **16,438**

మధ్యకారు రైతులు: (10 హెక్టార్ల లోపు) : **2,857**

పెద్దకారు రైతులు: (10 హెక్టార్లకు పైబడి) : **204**

ఈనాడు, నిజామాబాద్

అధికార యంత్రాంగం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాలకు వచ్చే ఫిర్యాదుల్లో సింహభాగం భూ వివాదాల పైనే ఉంటున్నాయి. దశాబ్దాల నుంచి భూదస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం పక్కాగా చేపట్టే నాథుడు లేకపోవడంతో భూముల వివాదాలు కుప్పలుతెప్పలుగా పేరుకుపోతున్నాయి. పలుకుబడి, ధన బలం ఉన్న వాళ్లు రెవెన్యూ సిబ్బందిని ప్రసన్నం చేసుకుని పరిష్కారం చేయించుకుంటున్నారు. సామాన్యులు మాత్రం లొసుగులు సవరించుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి అలసిపోయి ఆశలు వదిలేసుకుంటున్నారు. జిల్లాలో మొత్తం 2.62 లక్షలకు పైబడి రెవెన్యూ ఖాతాలుండగా ఇప్పటికి 1,03,386 ఖాతాలను పరిశీలించారు. ఇందులో 60 శాతానికి పైబడి లొసుగులు ఉన్నట్లు తేటతెల్లం కావడం (మిగతా 7లో)

భగీరథాన్ని పరుగులు పెట్టించాలి

న్యూస్‌టుడే, నిజామాబాద్ అర్బన్ : వచ్చే కొత్త సంవత్సరం నాటికి మిషన్ భగీరథ పనులు పూర్తిచేసి అన్ని గ్రామాలు, పట్టణాలకు మంచినీరు అందించాలని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధికారును ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లో క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో ఆవాస ప్రాంతాల అవసరాలకు తగినంత సామర్థ్యంతో కూడిన ఉపరిల నీటి ట్యాంకులు నిర్మించాలని, అదనంగా అవసరమైన ట్యాంకులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. సమావేశంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, విప్ గంపగోవర్ధన్, శాసన సభ్యులు గణేశ్ గుప్తా, హన్మంత్ షిండే, షకీల్, జీవన్ రెడ్డి, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో క్యాంపు కార్యాలయంలో ఎంపీ, ఎమ్మెల్యేలతో మిషన్‌భగీరథ పనులపై సమావేశమైన మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి

ఉప్పొంగిన వాగులు



జన్నెపల్లి వద్ద పులాంగ్‌వాగు నీటి ఉధ్ధృతి

సగటు 4 సెం.మీ. నమోదు

గరిష్ఠంగా డిచ్‌పల్లిలో

అత్యల్పంగా కోటగిరిలో

న్యూస్‌టుడే, నిజామాబాద్ వ్యవసాయం

జిల్లాపై వరుణుడు కరుణచూపాడు. వారం రోజుల కిందట కురిసిన భారీ వర్షాలకు తోడు రెండు రోజులుగా కురిసిన వర్షాలు పంటలకు జీవం పోశాయి. దాదాపు సగం మండలాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. శనివారం అధికారులు వెల్లడించిన లెక్కల ప్రకారం జిల్లాలో సగటున 4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

చెరువులు, కుంటలకు జలకళ

పదిరోజుల క్రితం వరకు బోసిపోయిన కుంటలు, చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయి. ఇప్పుడిప్పుడే జిల్లాలోని సగం చెరువుల్లోకి సగానికి పైగా నీరు వచ్చిచేరింది. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. డిచ్‌పల్లి, ఇందల్వాయి, నిజామాబాద్ నగరంలో పులాంగ్ వాగుకు వరద (మిగతా 7లో)

మండలం	డిచ్‌పల్లి	ఇందల్వాయి	నిజామాబాద్ పాత మండలం	వర్ని, రుద్రూర్	రెంజల్	ఎడపల్లి	నవీపేట	బోధన్	ధర్పల్లి	కోటగిరి
వర్షపాతం (సెం.మీ.లలో)	8.6	8.6	8.4	6	6.8	5.5	5.4	5	4.2	3



క్షతగాత్రులు సురేశ్, శ్రీనిధిలను అంబులెన్స్‌లో తరలిస్తూ..



శారద



శ్రీహిత్

పండగ వేళ విషాదం

అంతంపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు

తల్లీ కుమారుడి దుర్మరణం

వివరాలు.. 7లో..

న్యాయ విజ్ఞానంపై అవగాహన

నిజామాబాద్ న్యాయవిభాగం న్యూస్‌టుడే: విద్యార్థి దశనుంచే విద్యార్థులు న్యాయవిజ్ఞానాన్ని కల్గివుండాలని జిల్లా న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి సూర్యచంద్రకళ అన్నారు. శనివారం స్థానిక ఖలీల్‌వాడిలోని మోడ్రన్ పబ్లిక్ పాఠశాలలో న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయసేవ సంస్థ కార్యదర్శి సూర్యచంద్రకళ హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కల్గివుండాలని అన్నారు. అనంతరం సంస్థ సభ్యులు రాజ్‌కుమార్ సుబేదార్, న్యాయవాది ఆశనారయణలు పలుచట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు సురేంధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ విజయవంతానికి కృషి

వచ్చేనెల 9న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ కోసం జిల్లా న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి సూర్యచంద్రకళ శనివారం న్యాయసేవ సంస్థ భవన్‌లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వచ్చే నెలలో జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి వారితో చర్చించారు. ఇప్పుడినుంచే కేసుల పరిష్కారానికి కక్షిదారులతో మాట్లాడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు కోర్టు మెజిస్ట్రేట్ మేరీ సార దానమ్మ, రెండో అదనపుకోర్టు మెజిస్ట్రేట్ జావెద్‌పాషా, ఎక్సైజ్ మెజిస్ట్రేట్ పెద్ది చందన, ఏసీపీ ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.



పోలీసు అధికారులతో మాట్లాడుతున్న కార్యదర్శి

114 కిలోల గంజాయి స్వాధీనం

ఇద్దరు మహిళల అరెస్టు సూత్రధారుల కోసం పోలీసుల నిఘా

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని గురువారం రైల్వే పోలీసులు అరెస్టు చేసి వీరి వద్ద నుంచి 114 కిలోల ఎండు గంజాయి ప్యాకెట్లను రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి గంజాయి పట్టుకోవడం రైల్వే పోలీసుల చరిత్రలో ఇదే మొదటి సారి. పోలీసులు పట్టుకున్న ఈ ఎండు గంజాయి విలువ రూ. 11.40 లక్షలు ఉంటుందని గుర్తించారు. రైల్వే సీఐ లక్ష్మణ్ నాయక్, ఎస్సై సాయినాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీ చేస్తుండగా పెద్ద బ్యాగులు ఎక్కువ సంఖ్యలో కనిపించడంతో అనుమానంతో పరిశీలించగా వాటిలో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఈ గంజాయి బ్యాగులను తరలిస్తున్న ఇద్దరు మహిళలను అరెస్టుచేసి విచారించగా పలు వివరాలు వెల్లడించారు. సికింద్రాబాద్‌లో గత నెల రోజులుగా భారీగా రైళ్లలో గంజాయి కోసం తనిఖీలు చేస్తుండడంతో అప్రమత్తమైన గంజాయి స్మగ్లర్లు గంజాయిని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఎక్కించకుండా దేవగిరి ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ స్టేషన్ నుంచి కొద్ది దూరం వచ్చాక వాహనాలలో తీసుకు వచ్చి శివారు రైల్వే స్టేషన్‌లలో గంజాయి బ్యాగులను, వాటిని తరలించే వ్యక్తులను ఎక్కిస్తున్నట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. ఈ ఎండు గంజాయిని వైజాగ్ నుంచి అక్రమంగా ముంబయికి తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ గంజాయిని అక్రమంగా తరలించేందుకు ఉపయోగించిన చంద్రవలి, శివపతి అనే ఇద్దరు మహిళలు పంజాబ్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. హైదరాబాద్, కింద్రాబాద్ శివారు ప్రాంతాల్లో రోడ్లపక్కన గుడారాలు వేసుకుని నివసించే మహిళలను గుర్తించి గంజాయి అక్రమంగా తరలించేందుకు స్మగ్లర్లు వీరిని ఉపయోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అసలైన సూత్రదారులు పట్టుబడకుండా ఉండేందుకు ఒక్కసారి గంజాయి తరలిస్తే ఒక్కొక్కరికి రూ. 5000 వరకు ఇస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇందులో ప్రధాన సూత్రదారులను గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ మహిళల వద్ద దొరికిన సెల్‌ఫోన్ ఆధారంగా అసలు సూత్రదారులను గుర్తించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఆర్‌పీఎఫ్ సీఐ సరోజ్ కుమార్, జీఆర్‌పీ హెడ్‌కానిస్టేబుల్ పాండు, హమీద్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, పవన్, గురుదాస్, రవిరాజ్ ఉన్నారు.



దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు మహిళలను పట్టుకున్న రైల్వే పోలీసులు

గొలుసు చోరీ చేసిన నిందితుడి అరెస్టు

ఆర్మూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: గొలుసు చోరీ జరిగిన రెండు రోజుల్లోనే సీసీ కెమెరాలో లభించిన వీడియో పుటేజీల ఆధారంగా పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి ఆభరణాన్ని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆర్మూర్ సీఐ సీతారాం శనివారం తెలిపిన వివరాల ప్రకారం... ఆర్మూర్ పెద్దబజారుకు చెందిన బండారి భాగ్యలక్ష్మి పట్టణంలోని రాంమందిర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పని చేస్తోంది.. ఈ నెల 23 మధ్యాహ్నం పాఠశాలలో పని ముగించుకుని రోడ్డుపై ఒంటరిగా తన ఇంటికి నడిచి వెళుతుండగా పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయ సమీపంలోకి రాగానే వెనుకాలే ద్విచక్ర వాహనంపై వెంబడిస్తూ వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి భాగ్యలక్ష్మి మెడలోని రెండున్నర తులాల మంగళసూత్రం తెంపుకొని పారిపోయాడు. ఆమె తేరుకుని కేకలు వేసేసరికి నిందితుడు అక్కడి నుంచి దూరంగా పరారయ్యాడు. ఈ విషయమై బాధితురాలు అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించి సీసీ కెమెరా పుటేజీలు పరిశీలించారు. గొలుసు చోరీకి పాల్పడిన సమయంలో లభించిన సీసీ కెమెరా పుటేజీలో నిందితుడిని బాధితురాలు గుర్తించింది. ఈ నెల 25న ఎస్సై సంతోష్‌కుమార్, పోలీసులు రాములు, మల్లేషులతో కలిసి ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ రోడ్డులోని ఫ్లై ఓవర్ వంతెన సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా గోవింద్‌పేట్ నుంచి ఆర్మూర్ వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులు ఆ వ్యక్తిని నిలిపే ప్రయత్నం చేయగా పారిపోతుంటే పట్టుకుని విచారించారు. అతన్ని సిరికొండ మండలం మైలారం గ్రామానికి చెందిన దీశెట్టి మోహన్‌గా గుర్తించారు. ఈ నెల 23న గొలుసు చోరీ చేసినట్లు మోహన్ తన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడి వద్ద పోలీసులు 27 గ్రాముల బంగారు గొలుసు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. మోహన్‌ను జూన్ నెలలో భీమ్‌గల్ పోలీసులు అరెస్టు చేసినట్లు సీఐ సీతారాం తెలిపారు.



గొలుసు చోరీ చేసిన నిందితుడిని అరెస్టు చూపుతున్న సీఐ సీతారాం, ఎస్సై సంతోష్‌కుమార్, పోలీసులు

నిందితులపై చర్యలకు డిమాండు

జిల్లాపరిషత్, న్యూస్‌టుడే: జగిత్యాల జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న ఏఈఈ శ్రీకాంత్‌ను వేధించిన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పంచాయతీజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి బాబురాం డిమాండ్ చేశారు. సంఘటనను నిరసిస్తూ జిల్లాపరిషత్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. అక్కడ జరిగిన సమావేశంలో బాబురాం మాట్లాడుతూ.. శ్రీకాంత్ ఆత్మహత్య సంఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని చెప్పారు. వారి కుటుంబానికి రూ. 50 లక్షల ఆర్థిక సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, ఉపాధ్యక్షులు కల్పన, ప్రభాకర్ గుప్తా, సంయుక్త కార్యదర్శి నర్సింహనాయక్, కోశాధికారి మహేందర్‌రెడ్డి, అన్వర్, డీఈఈలు గంగాధర్, జలేందర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



జడ్పీ ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

సచ్‌ఖండ్, నంగల్‌దామ్ రైళ్లు రద్దు

నాందేడ్, న్యూస్‌టుడే: నాందేడ్ నుంచి శనివారం ఉదయం బయలు దేరాల్సిన నాందేడ్- అమృత్‌సర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, హిమాచల్- నంగల్‌దామ్ రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే డివిజన్ పీఆర్వో రాజేష్ షిండే ఒక ప్రకటనలో తెలిపారు. డేరా సచ్ఛసౌదాకు చెందిన గురుమిత్ రామ్‌రహీమ్‌ను సీబీఐ న్యాయస్థానం దోషిగా నిర్ణయించిన తర్వాత దిల్లీ, పంజాబ్, అమృత్‌సర్ హరియాణా తదితర ప్రాంతాల్లో హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో రైళ్లు రద్దు చేసినట్లు ఆయన తెలిపారు.



నాందేడ్, న్యూస్‌టుడే: నాందేడ్ అజ్‌ని- నాగ్‌పూర్ ప్రత్యేక రైలుకు తగినంత ప్రయాణికులు లేకపోవడంతో నష్టాల్లో నడపలేమని డీఎంఆర్ ఏకే సిన్హా శనివారం తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే నాందేడ్ విభాగం తరపున 07629 అనే పేరుగల ఈ ప్రత్యేక రైలును నడుపుతున్నారు. గత కొన్ని రోజులుగా ప్రయాణికులు లేకపోవడం, ఈ నెల 14న 6.61శాతం, 21న 10.3శాతం, 28న కేవలం 3.16 శాతం బుకింగ్ కావడంతో నష్టాల్లో రైలును నడుపలేమని ఆయన పేర్కొన్నారు.

నష్టపరిహారం అందజేయాలి

నాందేడ్, న్యూస్‌టుడే: నగరంలోని పదో వార్డు దత్తనగర్, మిత్రనగర్ పరిసరాల్లో గత ఆదివారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నీరంతా ఇళ్లలోకి చేరి తీవ్రంగా నష్టపోయిన బాధితులు న్యాయం చేయాలని శనివారం నగరపాలక సంస్థకు తరలివచ్చారు. వారం రోజులు గడుస్తున్నా నష్టపరిహారం చెల్లించలేదని ఎన్సీపీ మహిళా మోర్చా అధ్యక్షుడు సారికా బచ్చేవార్, గ్రామీణ జిల్లాధ్యక్షుడు రేఖాషిండే, ఆధ్వర్యంలో బాధితులు కమిషనర్ గణేష్ దేశ్‌ముఖ్‌కు వినతిపత్రం అందజేశారు.

భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు

నాందేడ్, న్యూస్‌టుడే: గణపతి బప్పా మోరియారే అని భక్తుల నినాదాలు, బ్యాండు మేళాలతో నృత్యాలు చేస్తూ వర్షం కురుసున్నా వినాయకున్ని వీధుల్లో నెలకొల్పడానికి ఊరేగింపుగా సుకెళ్లారు. 12 రోజుల పాటు పూజలందుకోనున్న వినాయకుడిని మండపాల్లలో కొలువుదీర్చారు. నగరంలోని తరోడా చౌరాస్తా, శ్రీనగర్, వజీరాబాద్, పాత, కొత్తమోండా తదితర ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసి వివిధ రకాల అలంకరణలు చేశారు. జిల్లాలో మూడు వేలకు పైగా గణేశ్ మండపాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. కలెక్టర్ అరుణ్ డోంగ్‌రే ధ్వని కాలుష్యాన్ని నివారించాలని, లౌడ్ స్పీకర్లు వినియోగించరాదని పేర్కొన్నారు.

ఉట్టి పోటీలు ప్రారంభం


నాందేడ్, న్యూస్‌టుడే: వినాయక చవితిని పురస్కరించుకుని న్యూమోండా మార్కెట్‌కు చెందిన శివసేన పార్టీ ఉపాధ్యక్షుడు కైలాస్ రాథోడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్టి పోటీలను పార్టీ సీనియర్ నాయకుడు నిఖిల్ లాతూర్‌కర్ ప్రారంభించారు. శుక్రవారం రాత్రి నిర్వహించిన పోటీల్లో జైహనుమాన్ గ్రూప్ సభ్యులు విజేతలుగా నిలిచి రూ. 33,333 నగదు బహుమతి అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్తలు దోండు పాటిల్, సహాయ ప్రముఖులు డాక్టర్ మనోజ్ బండారి పాల్గొన్నారు.



నష్టపరిహారం చెల్లించాలని కార్పొరేషన్‌కు తరలివచ్చిన బాధితులు



ఉట్టి పోటీలను ప్రారంభిస్తున్న శివసేన పార్టీ ఉపాధ్యక్షుడు నిఖిల్ లాతూర్‌కర్



ఇది జక్రాన్‌పల్లి చింతలూర్ నుంచి భీమ్‌గల్ మండలం చేంగల్ వరకు ఎంఆర్‌ఆర్ గ్రాంటు కింద సుమారు రూ.50 లక్షల వ్యయంతో ఏడాది క్రితం వేసిన రోడ్డుపై పడ్డ బుంగ.

ప్రతి గ్రామానికి అద్దంలాంటి రహదారులు నిర్మించామని చెబుతున్న నాయకులు.. ఒకసారి పల్లెలకు వెళ్లి చూస్తే తెలుస్తుంది వాటి సొగసు. వేసి కనీసం ఆరు నెలలు గడవక ముందే రోడ్లు ధ్వంసమవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో నాలుగేళ్లుగా 'గ్రామీణ రోడ్ల నిర్వహణ గ్రాంటు'(ఎంఆర్‌ఆర్) కింద చేపట్టిన పల్లె రహదారుల నిర్మాణం, మరమ్మతు పనుల్లో నాణ్యత లోపించింది. అధికారుల, గుత్తేదారులు ఏకమై ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. నాణ్యత లోపాలు గుర్తించాల్సిన నిఘా నియంత్రణ విభాగం నిద్రావస్థలో జోగుతోంది. ఉమ్మడి జిల్లాలో నాలుగేళ్లుగా ఎంఆర్‌ఆర్ కింద చేపట్టిన రహదారుల నిర్మాణం, మరమ్మతుల పనులపై పరిశీలన కథనం.



పరిశీలన



శుక్రవారం రాత్రి కురిసిన వర్షాలకు కోతకు గురైన ఇందల్‌వాయి నుంచి త్రియాంబక్‌పేట్ వరకు వేసిన రోడ్డు

నిఘా కరవు.. నాణ్యత మాటెత్తకు

కొట్టుకుపోతున్న రహదారులు.. పట్టింపులేని అధికారులు
కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా

న్యూస్‌టుడే, డిచ్‌పల్లి

రవాణా మార్గాలు అభివృద్ధికి దోహదపడతాయన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రహదారుల అభివృద్ధికి పెద్ద పీట వేసి కోట్లాది రూపాయలు రోడ్ల నిర్మాణాలకు వెచ్చిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో గత నాలుగేళ్లలో(2013-14 నుంచి 2015-16) 683 రహదారుల నిర్మాణం, మరమ్మతు పనులు మంజూరయ్యాయి. వీటి కోసం రూ.30.25 కోట్లు విడుదలయ్యాయి. ఇప్పటి వరకు 93 పనులు ఇంకా కొనసాగు.. తూనే ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాలో 463 పనుల్లో ఇంకా 52 పూర్తి కాలేదు. కొన్ని చోట్ల గుత్తేదారుల అలసత్వంతో నిర్మాణ పనులు నిలిచిపోగా, మరికొన్ని చోట్ల నిధుల లేమితో మరమ్మతుల పనులు ఆగిపోయాయి.

గతేడాది పనులు పెండింగ్‌లోనే

జిల్లాలో 2016-17, 2017-18 సంవత్సరాలకు 212 రహదారుల మరమ్మతు పనుల కోసం రూ.88.88 కోట్లు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు 197 పనులు పూర్తయ్యాయి. ఇంకా 15 పనులు పూర్తికావల్సి ఉంది.

నాణ్యత ప్రమాణాలు గాలికి

'గ్రామీణ రోడ్ల నిర్వహణ గ్రాంటు' కింద చేపట్టిన పనుల్లో నాసిరకం రాజ్యమేలింది. మరమ్మతులు చేసి కొత్తగా తారుపోసిన రహదారులు ఏడాదిలోపే ధ్వంసమై నడవడానికి కూడా వీలు లేకుండా పోతున్నాయి. మట్టి కలిపిన కాంక్రీటు వాడటం, తారు తగిన పరిమాణంలో పోయకపోవడం, క్యూరింగ్ చేయకపోవడం, రోలర్ తిప్పకపోవడం, రోడ్డుకు ఇరు వైపులా మట్టి సరిగా వేయపోవడం వంటి కారణాలతో నాణ్యత నగుబాటుగా మారింది.

వేల్పూర్, జక్రాన్‌పల్లి, భీమ్‌గల్, ధర్పల్లి, సిరికొండ, డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల్లో మరమ్మతులు జరిగిన రహదారులు రెండు, మూడు నెలల్లోనే ధ్వంసమయ్యాయి. అలాగే రోడ్డు పనులు పూర్తయిన మార్గాల్లో కొన్నిచోట్ల రోడ్లపై బుంగలు పడి ప్రమాదకరంగా మారాయి.

జక్రాన్‌పల్లి మండలం చింతలూర్ నుంచి భీమ్‌గల్ మండలం చేంగల్ వరకు వేసిన రోడ్డు, వేల్పూర్ మండలం కొత్తపల్లి నుంచి వాడి వరకు వేసిన రోడ్డు, భీమ్‌గల్ మండలం బడాభీమ్‌గల్ నుంచి ఎల్లమ్మ ఆలయం వరకు, భీమ్‌గల్ నుంచి ముచ్కూర్, రహత్‌నగర్, దేవక్కపేట గ్రామాలకు వేసిన వేసిన రోడ్లు ఆరు నెలలకే తారులేచిపోయి అధ్వానంగా తయారయ్యాయి. ఇందల్‌వాయి మండలం నుంచి త్రియంబక్‌పేట్ వరకు వేసిన రోడ్డు ఇటీవల కురిసిన వర్షాల కోతకు గురైంది. మోర్తాడ్ మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు గుంతలమయంగా మారింది.

పర్యవేక్షణలో నిర్లక్ష్యం

రోడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నిఘా నాణ్యత విభాగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. నాణ్యత లోపం ఉన్న పనులపై చర్యలు తీసుకోవడంలో మాత్రం వెనుకంజ వేస్తున్నారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలో విజిలెన్స్ అధికారులు గత అయిదేళ్లలో 3,465 పనులు పరిశీలించగా అందులో 532 పనులు నాణ్యత లేనివిగా గుర్తించారు. కానీ పరిశీలించిన పనులు 70 మాత్రమే ఉండటం గమనార్హం. ఇంత వరకు రూ.22.29 లక్షలు జరిమానా విధించినా రూ.10.67 లక్షలు మాత్రమే వసూలు చేశారు. ఆర్మూర్ డివిజన్‌లో 200 పనుల్లో లోపాలను గుర్తించగా కేవలం రూ.1.20 లక్షలు జరిమానా వేశారు. బోధన్ డివిజన్‌లో 124 పనులు లోపాలున్నాయని గుర్తించగా ఇప్పటి వరకు రూ.7.57 లక్షలు వసూలు చేశారు. క్షేత్రస్థాయిలో కోట్లాది రూపాయల వ్యయంతో రహదారుల నిర్మాణం జరుగుతున్నా అధికారుల జరిమానాలు మాత్రం వేలల్లో ఉండటం గమనార్హం. నిఘా నాణ్యత విభాగం వారు తూతూమంత్రంగా దాడులు చేస్తున్నారనే అపవాదు మూటగట్టుకుంటున్నారు.



ఇది వేల్పూర్ మండలం కొత్తపల్లి నుంచి వాడి వరకు రూ.15 లక్షలతో వేసిన రోడ్డు. నిర్మించిన తొమ్మిది నెలలకే బీటీ కొట్టుకుపోయింది ఇలా.

చీరల పంపిణీకి ఏర్పాట్లు

ప్రగతిభవన్, న్యూస్‌టుడే: దసరా పండగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీకి జిల్లాలో కావల్సిన ఏర్పాట్లు చేసినట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌కు వివరించారు. హైదరాబాద్ నుంచి సీఎస్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాకు 5,13,731 చీరలు వచ్చే నెల (సెప్టెంబర్) 15వ తేదీ వరకు వస్తాయని.. వీటిని నిల్వ చేసేందుకు ప్రత్యేకంగా గోదాంలను గుర్తించినట్లు తెలిపారు. వచ్చిన చీరలను వచ్చే నెల 18, 19 తేదీల్లో అర్హులైన వారందరికి పారదర్శకంగా అందజేస్తామని దీనికి గాను అధికారులను నియమించినట్లు చెప్పారు. మిగిలిన వారు ఎవరైనా ఉంటే మరుసటి రోజు అంటే 20వ తేదీన పంపిణీ చేసేందుకు ముందస్తుగా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. లబ్ధిదారులు వచ్చే ముందు ఏదైనా ఒక గుర్తింపు కార్డు..ఆధార్, ఎన్నికల గుర్తింపు కార్డు, పాన్ కార్డు, ఆహార భద్రత కార్డు ఇలా ఏదో ఒకటి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో పంపిణీ చేసే స్థలం, సమయం ఒక రోజు ముందే పత్రికల ద్వారా తెలియజేస్తామని చెప్పారు. పంపిణీ కార్యక్రమాన్ని గ్రామాల్లో రెవెన్యూ శాఖ, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్‌ల నేతృత్వంలో జరిగే విధంగా చూస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, పట్టణాల్లో మున్సిపల్ బిల్ కలెక్టర్లను పంపిణీ చేసేందుకు నియమించినట్లు చెప్పారు. చీరల పంపిణీ కార్యక్రమానికి స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులను ఆహ్వానిస్తామని తెలిపారు. ఆహార భద్రత కార్డులో వయస్సు లేని వారిని విచారించి అర్హులైన వారందరికి చీరలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. అర్హులు ఉండి కార్డులో పేరు లేని జాబితాను తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జయేశ్ రంజన్, డైరక్టర్ శైలజా రామయ్య, సీఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారిలు మాట్లాడుతూ..ఆహార భద్రత కార్డులో పేరు ఉండి..18 సంవత్సరాలు పై బడిన మహిళందరికీ కులాలకు అతీంగా చీరలను పంపిణీ చేయాలని చెప్పారు. పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. వీసీలో డీఎస్‌వో కృష్ణప్రసాద్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ హరికృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.



వీసీలో ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

సౌత్‌జోన్‌కు నలుగురి ఎంపిక

వినాయక్‌నగర్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని విక్టరీ ప్లే గ్రౌండ్‌లో ఈ నెల 20న జరిగిన సౌత్ జోన్ స్థాయి సెపక్‌తక్ర క్రీడ ఎంపికలో జిల్లాకు చెందిన నలుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని సెపక్‌తక్ర జిల్లా అధ్యక్షుడు గాదరి సంజీవ్ తెలిపారు. శనివారం నగరంలోని కలెక్టర్ మైదానం సౌత్‌జోన్‌కు ఎంపికైన క్రీడాకారులను జిల్లా సెపక్‌తక్ర సంఘం ఆధ్వర్యంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడారు. జిల్లా నుంచి మహిళల విభాగంలో సీహెచ్ రిక్కిరెడ్డి, ఎం నందిని, సీహెచ్ సాయి శ్రీ పురుషుల విభాగంలో ఎలెటీ అభినవ్‌రెడ్డి ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెలలో 28, 29, 30లలో విజయవాడలో జరిగిన టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. సౌత్ జోన్ సెపక్‌తక్రలో గెలపొంది క్రీడల్లో ఉన్నత స్థాయి చేరాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెపక్‌తక్ర అంతర్జాతీయ క్రీడాకారిణి పి. దీపిక, జిల్లా సంఘం బాధ్యులు సుమన్ చౌహాన్, సీహెచ్ బాగారెడ్డి, కబడ్డీ క్రీడాకారుడు ప్రశాంత్, కోచ్ శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికైన విద్యార్థులతో సెపక్‌తక్ర జిల్లా అధ్యక్షుడు గాదరి సంజీవ్

హాకీ పోటీలు ప్రారంభం

కంఠేశ్వర్, న్యూస్‌టుడే: శనివారం నగరంలోని డీఎస్‌ఏ స్టేడియంలో ధ్యాన్‌చంద్ స్మారక హాకీ టోర్నమెంటు అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒలంపిక్స్ అధ్యక్షుడు గడిల రాములు హజరై మట్లాడారు. హాకీ మాంత్రికుడిగా పిలిచే ధ్యాన్‌చంద్‌ను గుర్తుచేసుకుంటు నిర్వహించే హాకీటోర్నమెంటు జనాదరణతో పండగ వాతావరణాన్ని తలపిస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం జరిగే టోర్నమెంటులో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి 16 జట్లు పాల్గొంటున్నాయన్నారు. ఎ, బీ, సీ, డీ పూల్‌గా విభజించామని, డే, నైట్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్‌వో ముత్తెన్న, నల్గొండ కోచ్ మఖ్‌బుల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గడిల రాములు

బోధన్

బల్దియా కార్మికుల సమ్మె నోటీసు

బోధన్ పట్టణం: బోధన్ బల్దియా పొరుగుసేవల కార్మికులు శనివారం కమిషనర్ స్వామినాయక్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సంఘం 29, 30 తేదీల్లో టోకెన్ సమ్మె చేపడుతోందని వెల్లడించారు. వేతనాల పెంపుదల, పీఎఫ్, ఈఎస్ఐ ఖాతాల సక్రమ నిర్వహణ వంటి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు మల్లేష్, నాయకులు పర్వయ్య, గంగారాం, పోశెట్టి, గంగామణి, కళావతి ఉన్నారు.

సీఐటీయూ మహాసభలు జయప్రదం చేయాలి

బోధన్ పట్టణం,: సీఐటీయూ 8వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ బోధన్ డివిజన్ అధ్యక్షుడు యేశాల గంగాధర్ తెలిపారు. పట్టణంలోని తమ కార్యాలయంలో శనివారం కార్యక్రమ గోడప్రతులు ఆవిష్కరించారు. సెప్టెంబర్ 3, 4 తేదీల్లో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికవర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాల్సి ఉందని పిలుపునిచ్చారు. డివిజన్ కార్యదర్శి శంకర్‌గౌడ్, షేక్‌మీరా పాల్గొన్నారు.

విత్తనోత్పత్తి విధానాన్ని అలవర్చుకోవాలి

కందకుర్తి(రెంజల్), న్యూస్‌టుడే: విత్తనోత్పత్తి విధానాన్ని అలవర్చుకొని రైతులు పెట్టుబడుల భారాన్ని తగ్గించుకోవాలని నిజామాబాద్ ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా.నవీన్‌కుమార్ తెలిపారు. వ్యవసాయాధికారులు సిద్ధిరామేశ్వర్, రవీందర్, సౌమ్య, పల్లవితో కలిసి శనివారం మండలంలోని కందకుర్తి గ్రామంలో సోయాబీన్, పత్తి పంటల విత్తనోత్పత్తి, చీడపీడలు, తెగుళ్ల నివారణ చర్యలపై ప్రొజెక్టర్ ద్వారా రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు సోయాబీన్ పంట సాగు చేసే సమయంలో పంటకు చీడపీడలు ఆశించకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టి విత్తనోత్పత్తి విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సోయా పంటకు సోకిన పొగాకు లద్దెపురుగు నివారణకు ఫ్లూబెండమైడ్, ఎండాస్టికార్గ్ మందులను లీటరు నీటిలో ఒక మిల్లీలీటర్ చొప్పున కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు పిచికారి చేసుకోవాలని సూచించారు. పత్తి పంటకు పచ్చదోమ సోకితే డైనోసైడ్ అనే మందును లీటర్ నీటిలో 1.5 మిల్లీలీటర్ల చొప్పున కలిపి 200 లీటర్ల నీటిని పిచికారి చేయాలని సూచించారు.



సమస్యలను పరిశీలిస్తున్న మున్సిపల్ యంత్రాంగం

శోభాయాత్ర దారిలో అవసరాలు గుర్తించండి

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర సాగే దారిలో ఎక్కడా లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ ఎల్లయ్య సిబ్బందిని ఆదేశించారు. శోభాయాత్ర సాగే దారిని శనివారం కమిషనర్ స్వామినాయక్, సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. గుంతలు ఎక్కడెక్కడ ఉన్నాయన్నది స్పష్టంగా గుర్తించాలన్నారు. కల్వర్టుల సామర్థ్యాన్ని పరీక్షించాలని సూచించారు. స్థానికులతో మాట్లాడి అక్కడి పరిస్థితిపై ఆరా తీసి అందుకు తగ్గట్టుగా మరమ్మతు పనులకు ప్రణాళిక చేయాలన్నారు. యాత్ర ఆరంభమయ్యేలోగా పనులు పూర్తి చేయాలన్నారు. సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు హరికాంత్‌చారి, ఈవో వేణు, అడ్‌హక్ ఛైర్మన్ సాయినాథ్, డీఈ శివానందం, ఏఈలు శ్రీనివాస్, రఘు ఉన్నారు.

కీటకం.. అందం అదరహో

మోకన్‌పల్లి(నవీపేట గ్రామీణం): అచ్చం సీతాకోకచిలుకలా పోలికలు..అందమైన రెక్కలు..వాటిపై అద్దంలాంటి అమరికలున్న కీటకం నవీపేట మండలం మోకన్‌పల్లి పరిధిలోని అంజుమన్‌ఫారంలో శనివారం స్థానికులకు కనువిందు చేసింది. నవీపేట వైద్య, ఆరోగ్య శాఖలో సబ్ యూనిట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావు పెరట్లోని మొక్కలకు నీళ్లు పోస్తుండగా గన్నేరు పూల మొక్కపై వాలిన ఈ కీటకాన్ని చూసి స్థానికులకు చెప్పడంతో పలువురు చూసి అబ్బురపడ్డారు. మాస్ జాతికి చెందిన ఒక కీటకమిదని సామాన్యశాస్త్ర ఉపాధ్యాయుడు సాయిలు తెలిపారు. దీని రెక్కలపై ఉన్న అద్దంలాంటి అమరికలు చూసి ఇతర కీటకాలు, జంతువులు వాటి దగ్గరకు వెళ్లవన్నారు.





మంగల్‌పాడ్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపునీరు



నవీపేట తహసీల్దారు కార్యాలయం ఎదుట



తెగిన బ్రాహ్మణపల్లి వంతెనపై తాత్కాలిక వంతెన

పొంగిపొర్లిన వాగులు

మావందిఖుర్దు(బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు నిండుకుండలా పొంగిపొర్లాయి. స్థానిక వర్షంతోపాటు ఎగువ నుంచి వరద నీరు వచ్చి చేరడంతో వాగుల్లో జల ప్రవాహ పరిమాణం పెరిగింది. మావందిఖుర్దు శివారులోని పసుపువాగు నిండు కుండలా మారింది. వాగు నుంచి వరద నీరు దిగువకు ప్రవహిస్తుండగా తమ గ్రామాల్లో భూగర్భజలాలు పెరిగే ఆస్కారముందని పరిసర గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నవీపేట గ్రామీణం: నవీపేటలో కురిసిన వర్షంతో పలు కాలనీలు, ప్రభుత్వ కార్యాలయాలు జలమయమయ్యాయి. స్థానిక పోచమ్మకాలనీలో ఇళ్ల ముందు వర్షం నీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. తహసీల్దారు, పంచాయతీ కార్యాలయం ఎదుట నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. మార్కండేయ మందిరం వద్ద గుంతలమయంగా ఉన్న బాసర రహదారి వర్షానికి మరింతగా దెబ్బతినడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

రెంజల్: రెంజల్ మొండివాగు వద్ద తాత్కాలికంగా వేసిన రోడ్డు మరోసారి తెగిపోయి వరదనీరు ఉద్ధృతంగా ప్రవహించి రాకపోకలు నిలిచిపోయాయి. రెంజల్- బోధన్ రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. మొండివాగులో వరద ప్రవాహం పెరిగింది.

బ్రాహ్మణపల్లి(ఎడపల్లి): రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని బ్రాహ్మణపల్లి వాగుపై నిర్మించిన తాత్కాలిక వంతెన తెగి పాత, కొత్త గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామస్థులకు పాత గ్రామంలోనే పంట పొలాలున్నాయి. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి లోలెవల్ వంతెన పూర్తిగా కొట్టుకుపోయింది. కొత్త వంతెన నిర్మాణానికి రూ. 2.15 కోట్లు మంజూరు కాగా పనులు అర్ధంతరంగా నిలిచాయి. దీంతో తాత్కాలికంగా పక్కన చిన్న వంతెన నిర్మించారు. ప్రస్తుతం అది కూడా తెగడంతో రాకపోకలు నిలిచాయి. ఇప్పట్లో వంతెన మరమ్మతులు చేసే పరిస్థితులూ కనిపించడం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే వంతెన త్వరితగతిన నిర్మించలేదని ఎంపీటీసీ ప్రమీల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. కాగా మండలంలోని మంగల్‌పాడ్ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వరద నీరు నిలిచి లోనికి వెళ్లేందుకు వీలు లేకుండా తయారైంది.



రెంజల్ వద్ద వాగుపై తెగిపోయిన రహదారి



మావంది వద్ద నిండుగా ప్రవహిస్తున్న పసుపువాగు



యాదవరావుకు నియామకపత్రం అందిస్తున్న ఈవోపీఆర్డీ మహ్మద్‌సోఫీ

సర్పంచిగా బాధ్యతల స్వీకరణ

కందకుర్తి(రెంజల్), న్యూస్‌టుడే: మండలంలోని కందకుర్తి సర్పంచిగా ఉపసర్పంచి యాదవరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. గత నాలుగేళ్లుగా సర్పంచిగా కొనసాగిన కలీంబేగ్ తప్పుడు కులధ్రువీకరణ పత్రం సమర్పించి ఎన్నికయ్యారని తేలడంతో ఇటీవల రాష్ట్ర బీసీ కమిషన్ ఆయన్ను తొలగించాలని తీర్పు వెలువరించింది. దీంతో ఆయన్ను తొలగించి ఉపసర్పంచి యాదవరావును సర్పంచిగా నియమించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు చేశారు. ఈ మేరకు ఈవోపీఆర్డీ మహ్మద్‌సోఫీ ఆయనకు నియామకపత్రం అందజేసి బాధ్యతలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా యాదవరావు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కందకుర్తి ప్రఖ్యాతిని పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పర్యాటక కేంద్రంగా గుర్తించాలని కోరనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శివచరణ్, మజార్‌బేగ్, శంకర్‌పటేల్ ఉన్నారు.



గోడప్రతులు ఆవిష్కరిస్తున్న సబ్‌కలెక్టర్

ఆటోలపై ఎంఆర్ టీకా ప్రచార పత్రాలు

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: మిజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమం అమల్లో ప్రచార భాగస్వామిగా వ్యవహరిస్తున్న లయన్స్‌క్లబ్ వారు ముద్రించిన గోడప్రతులు, స్టిక్కర్లను సబ్‌కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వాటిని సీఐ సురేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఆటోలకు అంటించారు. ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగించి తట్టు, రూబెల్లా వ్యాధులకు కారణమైన వైరస్‌ను పూర్తిగా నిర్మూలించడానికి చేపట్టిన కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకునేలా ప్రచారం చేపడుతున్నామని క్లబ్ ప్రతినిధులను సబ్ కలెక్టర్ అభినందించారు. కార్యక్రమాల్లో క్లబ్ జిల్లా పూర్వ గవర్నర్ బసవేశ్వర్ రావు, ప్రతినిధులు కొడాలి కిషోర్, శ్రీనివాస్, నర్సయ్య, సూర్యనారాయణ, చక్రవర్తి, సుబ్బారావు, రమణారెడ్డి, సురేందర్‌చౌదరి, ధామసయ్య, శేఖర్, చంద్రకరణ్ రెడ్డి, సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

నాగన్‌పల్లి(బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే): మండలంలోని నాగన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ గంగాధర్ శనివారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, భోజనానికి వినియోగించిన సరకుల రికార్డును పరిశీలించారు. మెనూ పాటించడంతోపాటు, పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. వండిన అన్నం, కూరలను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు సాయారెడ్డి, ఆర్ఐ అశోక్ ఉన్నారు.



విద్యార్థులకు వడ్డించే పప్పును పరిశీలిస్తున్న తహసీల్దార్

బోధన్


పెన్షన్ విద్రోహ దినంగా ఆచరించాలి

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా ఆచరించాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఒక ప్రకటనలో కోరింది. కమిటీ ఆధ్వర్యంలో ప్రకటన విడుదల చేశారు. సీపీఎస్ ఉత్తర్వులు రద్దు చేసి, పీఎఫ్ఆర్డీఏ ఒప్పందం ఉపసంహరణ, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్లపై ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. నల్లబ్యాడ్జీలు ధరించి సామూహిక ధర్నాలో పాల్గొనాలని కోరారు.

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



వినాయకుడికి పూజలు చేస్తున్న ప్రతినిధులు







రెంజల్‌లో వినాయక ప్రతిమలను ఊరేగిస్తున్న భక్తులు

దర్యాపూర్‌లో పెన్సిళ్లు, షార్ప్‌నర్లతో తయారు చేసిన గణనాథుడు

బోధన్ పట్టణం, న్యూస్‌టుడే: బోధన్ పట్టణంలో వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీచక్రేశ్వర శివ మందిర్‌లో సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి వినాయకుడిని కొలువుదీర్చారు. డీసీసీబీ ఛైర్మన్ గంగాధర్‌రావు పట్వారీ, మున్సిపల్ ఛైర్మన్ ఎల్లయ్య, ఆలయ అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు సాయినాథ్, సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు హరికాంత్‌చారి, ప్రధాన కార్యదర్శి వీరేందర్, కోశాధికారి లింగం, వివిధ పార్టీల నాయకులు, భక్తులు హాజరయ్యారు. వినాయక చవితి ప్రత్యేక పూజా సామగ్రి విక్రయాలతో పాత బసాండు ప్రాంతం కిటకిటలాడింది. గుప్తా బ్రదర్స్ ఆధ్వర్యంలో మట్టి గణపయ్యలను డీసీసీబీ, మున్సిపల్ ఛైర్మన్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంబేడ్కర్‌చౌరస్తాలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సీఐ సురేందర్‌రెడ్డి పంపిణీ చేశారు.

రెంజల్: మండలంలోని ఆయా గ్రామాల్లో 140 వినాయక విగ్రహాలను నిర్వాహకులు కొలువుదీర్చారు. అత్యధికంగా రెంజల్ మండల కేంద్రంలో 24 ప్రతిమలు నెలకొల్పి పూజలు నిర్వహించారు. గ్రామాల సార్వజనిక గణేష్ మండలి నిర్వాహకులు భాజాభజంత్రీలు, డప్పువాయిద్యాల మధ్య విగ్రహాలను ఊరేగింపు నిర్వహించగా.. పోలీసులు గ్రామాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

దర్యాపూర్(నవీపేట గ్రామీణం): మండలంలో గణనాథుల ఏర్పాటు కార్యక్రమం కనులపండువగా నిర్వహించారు. హనుమాన్ ఆలయాల నుంచి గణేష్‌ల ప్రతిమలను ఊరేగింపుగా తీసుకెళ్లి కొలువుదీర్చారు. దర్యాపూర్‌లో రైతు గణేష్ మండలి ఆధ్వర్యంలో భారీ విగ్రహం ఏర్పాటు చేశారు. మండలంలో 307 గణనాథుల మండపాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారని ఎస్సై రవీంద్ర నాయక్ తెలిపారు. కాగా నవీపేటలోని దర్యాపూర్‌కు చెందిన కౌండిన్య గౌడ గణేష్ మండలి నిర్వాహకులు ఏటా ప్రత్యేక ఆకారాల్లోని వినాయకుడి ప్రతిమలను ఏర్పాటు చేస్తున్నారు. ఈసారి 3,200 పెన్సిళ్లు, 1,600 షార్ప్‌నర్లతో ఆర్మూర్‌కు చెందిన కళాకారుడు వెంకటి తయారు చేసిన వినాయక ప్రతిమను ఏర్పాటు చేశారు. నవీపేటలో ఈ గణపతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



దర్యాపూర్‌లో రైతు గణేష్ మండలి వద్ద పూజలు చేస్తున్న యువకులు



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న సీఐ



కందకుర్తిలో సభ్యత్వ నమోదు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

గ్రామాల్లో కాంగ్రెస్ బూత్ కమిటీలు

బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సాలూర, తగ్గెల్లి, హున్సా, మందర్నా, ఖాజాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బూత్‌స్థాయి కమిటీలను శనివారం నియమించినట్లు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లె రమేష్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి బూత్‌స్థాయి కమిటీల ఆధ్వర్యంలో కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శంకర్, లింగమ్మ, నాయకులు రవి, అశోక్, దేవురావు, గంగారాం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కందకుర్తి, బాగెపల్లి(రెంజల్), న్యూస్‌టుడే: మండలంలోని కందకుర్తి, బాగెపల్లి గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ బూత్‌లెవెల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కందకుర్తిలో పార్టీ జిల్లా కార్యదర్శి జావిద్, మండలాధ్యక్షుడు సాయారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించగా, బాగెపల్లిలో జడ్పీటీసీ సభ్యుడు నాగభూషణంరెడ్డి చేపట్టారు. కందకుర్తిలో అధ్యక్షులుగా మిర్జానిసార్‌బేగ్, మిర్జాఅసద్‌బేగ్, ఆకాష్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అజ్మద్‌బేగ్, హరుణ్ ఖాన్, ఇమ్రాన్‌బేగ్, గయాసొద్దిన్, అహ్మద్‌పటేల్, లతీఫ్‌బేగ్, ఖుద్దూస్, కార్తిక్, సర్పంచి వాణిగౌడ్, సురేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

సోయాబీన్ పంట లద్దె పురుగుపై ఆందోళన వద్దు

బోధన్, న్యూస్‌టుడే: సోయాబీన్ పంటను లద్దె పురుగు ఆశ్రయించిన విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి (ఏవో) వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. కిందటి నెలకొన్న వర్షాభావంతో సోయాను లద్దె పురుగు ఆశ్రయించిందన్నారు. అయితే రైతులు అవగాహన లేకుండా మందులు పిచికారి చేయడం వల్ల ఉపయోగం లేదన్నారు. లద్దెపురుగు పగటివేళ భూమిలో దాక్కుంటాయన్నారు. రాత్రి పంటపై దాడి చేస్తాయన్నారు. ఆకులను తినేయంతో పంట బేలగా కనబడుతుందన్నారు. పూతరాలేదని కర్షకులు హైరానా చెందుతున్నారన్నారు. సోయా పంట ఆకులు నాలుగైదు సార్లు రాలిపోయినా ఇబ్బంది లేదన్నారు. దిగుబడికి ఢోకా ఉండదన్నారు. రైతులు ఇమామేక్టిన్ బెంజోయెట్ అనే మందును 100 గ్రాములు లేక ఫ్లూబెండమైడ్ 60 గ్రాములు అది లభించనట్టయితే నోవాల్యురాన్ 200 మిల్లీలీటర్ కొనుగోలు చేసి 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు పిచికారి చేయాలన్నారు. కేవలం సాయంత్రం వేళ మాత్రమే మందు పిచికారి చేయాలని వివరించారు. ఇతర పంటల మాదిరి ఉదయం వేళ పిచికారి చేస్తే ఫలితం ఉండదన్నారు.



సోయా పంటలో లద్దె పురుగులు

యువమోర్చాలోకి చెక్కీక్యాంపు యువకులు



పార్టీలోకి ఆహ్వానించి కండువా వేస్తున్న నాయకులు

బోధన్, న్యూస్‌టుడే: మండలంలోని చెక్కీ క్యాంపునకు చెందిన పలువురు యువకులు శనివారం భాజపా అనుబంధ యువమోర్చాలో చేరారు. ప్రధాని నరేంద్రమోదీ దేశానికి అందిస్తున్న అవినీతిరహిత స్వచ్ఛపాలన తమను ఆకర్షించిందని వారు తెలిపారు. జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ, భారత్‌ను అభివృద్ధి పథంలో ప్రపంచపటంలో నిలబెడుతున్న మోదీకి మద్దతుగా నిలవాలనే తలంపుతో తాము కాషాయ కండువా ధరించడానికి సిద్ధమయ్యామని పేర్కొన్నారు. భాజపా మండలాధ్యక్షుడు అశోక్‌గౌడ్, యువమోర్చా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు హరికృష్ణ తదితరులు ఉన్నారు.

కిక్కిరిసిన పశువుల సంత

రూ.3 కోట్లకు పైగా వ్యాపారం

సాటాపూర్(రెంజల్), న్యూస్‌టుడే: తెలంగాణలోనే ప్రసిద్ధి పొందిన సాటాపూర్ సంత శనివారం వ్యాపారులు, పశువులతో కిక్కిరిసింది. ప్రతి శనివారం జరిగే ఈ సంతలో రూ.3 కోట్లకు పైగా విలువ చేసే పశువుల క్రయవిక్రయాలు జరిగాయి. బక్రీద్ పండగకు ముందు చివరి సంత కావడంతో పశువుల ధరలు భారీగా పలికాయి. వివిధ జిల్లాల నుంచే వ్యాపారులు, కొనుగోలుదారులు పెద్దఎత్తున తరలివచ్చారు. లేత కంకదూడలకు డిమాండ్ ఏర్పడింది. వ్యాపారులు కొనుగోలు పత్రాలను నమోదు చేసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యాలయంలో పోటీపడ్డారు. ప్రతి వారం సంత ద్వారా పంచాయతీకి రూ.10 వేల లోపే ఆదాయం వస్తుండగా. ఈ వారం ఏకంగా రూ.40 వేలు వచ్చింది.

గోవిక్రయాలు జరగకుండా పహారా

సాటాపూర్ సంతలో గోవిక్రయాలు జరుగకుండా రెంజల్ పోలీసులు శనివారం గట్టి పహారా ఏర్పాటు చేశారు. బక్రీద్ పండగకు ముందు చివరి సంత కావడంతో ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏఎస్సై రఫీయొద్దిన్ సంతలో బందోబస్తు నిర్వహించారు. గోవుల విక్రయం జరుగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టారు. అన్ని రహదారుల వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. గ్రామీణ సీఐ గోవర్ధనగిరి కందకుర్తి సరిహద్దు చెక్‌పోస్టును పరిశీలించారు. రాత్రివేళలో మహారాష్ట్ర నుంచి వచ్చే వాహనాలను ప్రత్యేక తనిఖీ చేయాలని ఆదేశించారు.



సాటాపూర్ వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు



మహారాష్ట్ర నాయిగావ్ నుంచి తెచ్చిన రూ.లక్షన్నర విలువ చేసే కంకదూడలు



సంతలో వ్యాపారుల రద్దీ

EENADU CLASSIFIEDS



POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.



WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Business Opportunity in Education & E-Pay Seva Dist & Mandal Area wise 9052339052/ 8498963334/ 8498963335/ 8790439969

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

అదనపు సంపాదన: LIC ఏజంట్లు & ప్రతి ఒక్కరికి Star Health Ins. Co.లో Advisorగా చేరి అత్యధికంగా సంపాదించండి. సం॥ పురుషోత్తం MA, 25 Years Exp. in LIC. ✆: 9440090523.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

శ్రీ సాయి క్యాండిల్స్ నిజామాబాద్ కొవ్వొత్తుల & తయారి ద్వారా రోజుకు 800/- వరకు సంపాదన. అచ్చుమైనము అమ్ముతాము తయారైన క్యాండిల్స్ కొంటాము. ✆ 9542363151

నాగేంద్ర కుటీరపరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మేడ్ & హైడ్రాలిక్ మిషన్స్ అమ్మకం. తయారైనవి కొంటాం, Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, వైజాగ్ ✆ 88850 99387. (నో ఛార్జెస్).

రూ. 25,000/- పెట్టుబడితో మంచి సంపాదన. స్కూల్స్, కాలేజీల్లో Health Project. జిల్లాలవారీగా ఫ్రాంఛైజీకి ఆహ్వానం. Meditrix, ✆ 7997584124/ 7893449208.

AYHC ఫార్మసీ ప్రొడక్ట్స్ అన్ని మెడికల్ షాప్స్‌కి సప్లై/ కలెక్షన్ కొరకు డిస్ట్రిబ్యూటర్స్, సూపర్ స్టాకిస్ట్ AP/TS అన్ని జిల్లాలో కావలెను మీ పెట్టుబడిపై 40% ఆదాయం 8500906282.

FOR SALE

NZB కంఠేశ్వర్‌లో ఉన్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ఫర్నీచర్ మరియు అడ్డతో, మాస్టర్లు, క్లీనర్లతో సహా అమ్మబడును. సంప్ర॥. ✆: 8522002818, 9848971908.

SAREES

లక్ష్మీనరసింహ సిల్క్స్: తెలంగాణలో మొట్టమొదటి కంచి, పెళ్లిపట్టు, ఫ్యాన్సీ చీరలు, డిజైనర్ సారీస్ & డ్రెస్ మెటీరియల్స్, సూటింగ్, షర్టింగ్, పీసులు హోల్‌సెల్ & రిటైల్ ధరలకు లభించును. సం॥ జవహర్ రోడ్, NZB. ✆: 9948799888.



MULTIMEDIA

Winners Multimedia Training in NZB 100% well settled Students, Graphic, Web-3D's Max, Revit, Autocad, Spoken English, Video Editing. ✆: 8790231004.



MACHINERY FOR SALE

ప్లాస్టిక్ ఇంజక్షన్ మొల్డింగ్ మిషన్ 100 Tones కెపాసిటి గల మిషన్ అమ్మబడును. ✆ 91007 20757.



ఘట్‌కేసర్, శ్రీనిధి నెస్ట్, ఇంపీరియల్ పార్క్, కోజీపార్క్, పారడైజ్‌పార్క్, మనోరూప, వినూత్న, హరిహర్ష, ప్రైడ్‌హోమ్స్‌లలో ప్లాట్లు కొనబడును. Ph: 9849040195

FLAT FOR SALE

Flat For Sale Flat No: 502, 950 Sft. 5th Floor, Satyam Apartment, Kanteshwar, Nizamabad. ✆: 9440060142, 8464848424.

మేడ్చల్ కోర్టు రోడ్‌లో KLR నగర్ 3rd ఫేస్ నందు అన్ని సదుపాయాలతో తక్షణ గృహనిర్మాణానికై అనువైన HMDA ప్లాట్స్ కలవు. బ్యాంక్ లోన్ కలదు. స్పాట్ Reg. ✆ 9030491367

Flat for Sale 1250 Sft 2BHK 2nd floor Flat in Gangastan 2 for Sale. ✆: 7386911369.

HOUSE FOR SALE

Independent Triplex Villa for Sale in Anthem Vistas at Kompally. Furnished 6920 Sq.ft, Constructed Area with 6 Bed Rooms, Genuine Buyers Contact: 9949777922 (Care Taker)

KLR Venture P.No. 563 G+1 200 Sqyds 3200 Sft 5 BHK 2nd Phase HMDA Layout Near Medchal Busstop ✆ 9490691388/ 9247860530

LAND FOR SALE

NZB నుండి 15 కి.మీ దూరంలో, మోపాల్ నుండి డిచ్‌పల్లి మండలం, దూస్‌గాం వెళ్లేదారిలో 8 ఎకరముల వ్యవసాయ భూమి (2 బోర్‌బావులతో) అమ్మబడును. ✆: 9440032009.

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

Medchal HMDA Prime Villa Plots NH-44, Facing Venture Gated Comm, All Amenities Dir Access to Medchal Rly Stn, 5 Min to Bus Stand. Spot Reg 70% Bank Loan. 9963584000/ 9959392345.


Plots for Sale/ Purchase Munganur, Koheda, P.Amberpet, Hyt.Ngr, Turkamzal, Ibhrahimpatnam surrounds 9493681469/ 9347320539.

Hyd మేడ్చల్ HMDA ప్రతిష్టాత్మకమైన వెంచర్లో రైల్వేస్టేషన్ & NH.44 ప్రక్కన ఓపెన్ ప్లాట్స్ బ్యాంకులోన్‌తో కలవు. 9866983900, 9885243900 Prime 40x60 Villa Plots Also.

హైద్రాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ॥కే HMDA ప్లాట్స్ కలవు 22 లక్షలకే 2BHK హౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. ✆ 9642142265

PROPERTY FOR SALE

బిల్డింగ్‌లు అమ్మబడును. నిజామాబాద్ నగరంకు ఆనుకొని ఉన్న ఖానాపూర్ బైపాస్ రోడ్‌కు ఆనుకొని ఉన్న మంచి రెసిడెన్షియల్ ఏరియాలో నూతనంగా, ఆధునికంగా అన్ని సౌకర్యాలతో మంచి వాతావరణంలో నిర్మించిన బిల్డింగులు 2BHKతో 183 చ.గ. వైశ్యాలం గలది అమ్మబడును. ఆసక్తిగలవారు సంప్రదించండి. సెల్ నెం: 9848031658.



NZB ఆదర్శ నగర్, దుబ్బ 1600 Sft అన్ని రూంలు POP & కప్‌బోర్డ్స్‌తో గల 1st ఫ్లోర్‌లో 2BHK పోర్షన్ అద్దెకు ఇవ్వబడును. ✆: 9848020856, 9912999013.

నిజామాబాద్‌లో వినాయక్‌నగర్ లక్ష్మి TVS షోరూం పైన 2nd Floorలో సింగిల్ బెడ్‌రూం అద్దెకు ఇవ్వబడును. రెసిడెన్షియల్‌కు & కమర్షియల్‌కు అనువైనది. సం॥ ✆: 9949145708.

COMMERCIAL

ద్వారకానగర్ NZBలో 300 Sqryds గల బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును. కమర్షియల్స్, హాస్పిటల్స్, బ్యాంక్స్, ఆఫీసులు, ఇన్‌స్టిట్యూషన్స్ కొరకు అనువైనది. సం॥ ✆: 9346746099, 9346746088.



Wantded Male Compounders and Experienced OT Sisters can Preform normal delivery for Vaishnavi Hospital, NZB. Salary Depends upon, exp: 9010177747.

Wanted Front office Executives (Female)/ Optometrists/ Opticians/ Pharmacy/ OT Staff for Hyderabad based Corporate Eye Hospital in Nizamabad. Contact: 7989755783.

Wanted Teacher to teach VIII to X E/M Biology Prat time (Afternoon) Sri Sai High School, Kanjar Beside Nizamabad. ✆: 9989448828.

Lalitha Spices Wanted Distributors & Sales Executives Experienced Candidates are Required ✆ 9030732777/ 8341443477

శ్రీనివాస్ గ్యాస్ట్రో & లివర్ హాస్పిటల్‌లో పనిచేయుటకు Duty Doctors (MBBS) కావలెను & స్టాఫ్ కావలెను. ✆: 9542644242, 9177688926.

ఆర్మూర్‌లో గల ప్రముఖ బట్టల షాపులో పనిచేయుటకు అనుభవజ్ఞులైన సేల్స్‌మెన్స్ మరియు సేల్స్‌గర్ల్స్ కావలెను. సంప్రదించండి. Cont. 9440131456.

చిన్నపిల్లల స్కూల్‌లో పనిచేయుటకు ఆయమ్మలు కావలెను. జీతం:- 4,500/-, బ్లోసమ్ స్కూల్, ప్రతిభ హాస్పిటల్ లైన్, ప్రగతినగర్, నిజామాబాద్. ✆: 8074081861.

ఫీజులేదు Hyd లో ప్రముఖ MNC కంపెనీలకై హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూ॥వైజర్స్ కా॥ జీ: 13-18 వేలు రూం + భోజనం ఫ్రీ. ESI + PF చదువు లేకున్నా జాబ్, ✆ 7330250599.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

Cignattk Health Insuranceలో పనిచేయుటకు, అడ్వైజర్స్, సేల్స్ మేనేజర్స్ కావలెను. అయ్యప్పగుడి దగ్గర, కంఠేశ్వర్‌రోడ్, NZB. ✆: 9948694495.

భాగ్యలక్ష్మీ ఫిజియోథెరపి క్లినిక్, వినాయక్‌నగర్, NZBలో పని చేయుటకు డిగ్రీ (B.Sc నర్సింగ్) అమ్మాయిలు కావలెను. (లోకల్ వారికి ప్రాధాన్యత). ✆: 8639180462.

ప్రముఖ కంపెనీలో పని చేయుటకు లేడి కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. (ట్యాలీ కంప్యూటర్ నాలెడ్జ్) కలిగి ఉండాలి. మరియు సూపర్ వైజర్స్ కావలెను. ✆: 9948736456.

బాన్సువాడలో గ్యాస్ సప్లయ్ చేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. సంప్రదించండి. ✆: 8341745474.

ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు Male/ Female స్టాఫ్ కావలెను. సంప్ర॥ ఖలీల్‌వాడి, నిజామాబాద్. ✆: 8520862561.

లక్ష్మి TVS 2 వీలర్ షోరూమ్‌లో పని చేయుటకు ఆఫీస్ బాయ్ & వాషింగ్ బాయ్ కావలెను. వెంటనే సంప్రదించగలరు. లక్ష్మి TVS, రాజీవ్‌గాంధీ రోడ్, వినాయక్‌నగర్, నిజామాబాద్. Cell: 9949145708.

తెలంగాణ వార్తలు న్యూస్ ఛానల్‌లో న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ. జీ: 18,000/- ✆ 9553009758/ 9652236957.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్‌లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్‌లు కావలెను. ✆ AP:8639000084/ 7993704937/ TS:8142322214/ 53.

పెద్దవారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం + వసతి. ECIL, హైద్రాబాద్ ✆ 9502192727, 9000165899.

తెలంగాణ ప్రభుత్వ దీనదయాల్ పథకం ద్వారా మహిళలకు బ్యూటిషన్ కోర్స్ ఉద్యోగాలు హాస్టల్ + భోజనం రవాణా ఛార్జి ఎటువంటి ఫీజులేదు. ✆ 8297316451

ప్రముఖ టెలికాం కంపెనీ Idea కొరకు మాక్లూర్‌లో ప్రిపైడు డిస్ట్రిబ్యూటర్లు మరియు NZB, మాక్లూర్, నందిపేట్‌లో సేల్స్ ప్రమోటర్లు కావలెను. ✆: 9848103048.

ఇంటి పనులు, వంట, ఇతర పనులు చేయడానికి వైశ్యకుల ఆడ పనిమనిషి కావలెను. (వసతి సౌకర్యం) కలదు. ✆: 9440090293, NZB.

NZBలో N.S.S. Co. తరపున పని చేయుటకు ఇంటర్, డిగ్రీ (M/F) సూ/వై, కం॥ఆ॥ జీ 8K, సె॥గార్డ్స్ (M/F) జీ: 7k & హెల్పర్స్ 5K+రూం, 10 AM to 9 PM. ✆: 9440980909.

శ్రీ బాలాజీ స్కానింగ్ సెంటర్‌లో పని చేయుటకు మార్కెటింగ్ Boys (Inter, Degree) & వంట మనిషి కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆: 9703229990, NZB.

ప్రముఖ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవం కల్గిన సిస్టర్స్ కావలెను. సంప్ర॥ సరస్వతీనగర్, NZB. ✆: 9849299988, 9849437221.

మా సంస్థలో రిసెప్షనిస్టు, ఆఫీస్ ఇన్‌చార్జ్/ అటెండర్ పని చేయుటకు వెంటనే కావలెను. GPS స్టడీ సర్కిల్, NZB. డైరెక్టర్. ✆: 7386767939, 9866297335.

చిన్న పిల్లల స్కూల్‌లో పని చేయుటకు ఆఫీస్‌బాయ్, ఆయమ్మలు కావలెను. జీతం: 4500/-, బ్లోసమ్ స్కూల్, ప్రతిభ హాస్పిటల్ లైను, ప్రగతినగర్, NZB. ✆: 8074081861.

Wanted Maths Sir/ Teacher to Teach 1 to 5th Class in E/M School, Blossom School, NZB, Good Salary. ✆: 9849217374.

ప్రముఖ సంస్థలోని నిజామాబాద్, ఆర్మూర్, కామారెడ్డిలో వర్క్ చేయుటకై మార్కెటింగ్ సూపర్‌వైజర్స్ & సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత 7th - డిగ్రీ. సం॥ ✆: 9966318282.

Marketing Executives Spoken English & Receptionist (Female) Mutimedia faculty Q: Any Degree, fluency in English, Contact: ✆: 8096495520, 9676465150.

Wanted Lady Teachers to teach English & EVS up to V Class and Experienced Incharge also. Sahithi Vidyanikethan, Borgam(P), NZB. ✆: 9848582887.

Wanted Marketing Managers & Workers Sri Ram Enterprises, Hamalwadi X Road, Near Saibaba Temple, NZB. ✆: 9494058251.

Prajay Inviting Experienced Marketing Persons for Venture at Shamirpet Salary + Incentives. Contact: 9182135265.

30 సం॥ల అనుభవం గల కన్స్‌ట్రక్షన్ కంపనీ కొరకు అనుభవం గల మార్కెటింగ్ మేనేజర్స్, డెవలప్‌మెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ కావలెను. టీమ్‌లీడర్స్, హౌస్‌వైఫ్స్ & రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి ప్రాధాన్యత. సంప్ర॥ 9885169696.

MARKETING / SALES

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

ప్రభుత్వ కాంట్రాక్టర్ వద్ద మండలాల వారిగా పనిచేయుటకు M/F మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 9100639214/ 9133511799

FACULTY / TEACHERS

Wanted Incharge, Office Assistant & Teachers for English, Maths (Pre-Primary, Primary) for a School in Nandipet. Transportation will be Provided, ✆: 8688607403.

Basic E/M Trained Graduates for E/M HM & Teachers for I to V Classes, Interview: 28-08-17 at 11:30 AM. ✆: 9666678885, 9290812374.

MEDICAL

Urgently Req Bloodbank Technicians Exp/ Freshers & Marketing Exe's Sanjeevini Bloodbank. RTC 'X' Roads, Hyd. ✆ 9246508593

SECURITY GUARDS

చిట్యాల మరియు అరకొండ (కామారెడ్డి) ఏరియాలో పననిచేయుటకు అనుభవంగల సెక్యూరిటి సూపర్‌వైజర్ & గార్డ్స్ కావలెను. సంప్ర: 7799017694



2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

To Book Your Classified Advertisements Please Call: ✆
9959097634
8008709961
★ GST వర్తించును.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

క్లాసిఫైడ్ క్లాసిఫైడ్ క్లాసిఫైడ్ క్లాసిఫైడ్ క్లాసిఫైడ్ క్లాసిఫైడ్ క్లాసిఫైడ్ క్లాసిఫైడ్

క్లాసిఫైడ్స్ ప్రతిరోజూ నిజామాబాద్ జిలా ఎడిషన్‌లో

తక్కువ ఖర్చుతో క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి, అధిక స్పందనలు పొందండి.

వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ...
ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాలు అమ్మకాలు... కొనుగోళ్ళు...
ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు...
మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు...
మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...

5 లైన్ల ప్రకటన రూ. 195/- మాత్రమే

వివరాలకు: 9959097634, 8008709961
బర్ధిపూర్ గ్రామం, డిచ్‌పల్లి, ఫోన్ : 245661,
నిజామాబాద్, ఫోన్: 221736,
కామారెడ్డి, ఫోన్: 222774

ఆర్‌ఎంపీ వ్యవస్థ రద్దుకు వినతి

నిజామాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: ఆర్‌ఎంపీ పీఎంపీల వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ అజ్జ శ్రీనివాస్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని విజన్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌ఎంపీలకు పీఎంపీలకు ప్రభుత్వ శిక్షణ ఇచ్చి గ్రామాల్లో వైద్యం చేసుకునేందుకు ధ్రువపత్రాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయడం సరైనది కాదన్నారు. పిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ రామ్ చందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇలా కనీస అర్హత లేనివారికి వైద్యం చేయవచ్చని సర్టిఫికెట్లు ఇవ్వడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పీహెచ్‌సీలలో, ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులను, సిబ్బందిని నియమించాలి తప్ప ఇలా చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమే అవుతుందన్నారు. డాక్టర్ రామ్మోహన్ రావు, బాన్సువాడకు చెందిన పిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ తోట కిరణ్, డాక్టర్ కౌలయ్య, వినోద్‌కుమార్ గుప్తా తదితరులు మాట్లాడారు.

మదర్ థెరిసా జయంతి

నిజామాబాద్ వైద్యవిభాగం, న్యూస్‌టుడే: ఇన్నర్‌వీల్ క్లబ్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ నర్సింగ్ స్కూలులో మదర్ థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొని స్వచ్ఛందంగా సేవచేస్తున్నవారిని గుర్తించి వారికి ఇన్నర్ వీల్ క్లబ్, జేసీస్ రెట్ వింగ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు జయశ్రీ తెలిపారు. అవార్డు అందుకున్న మూడ నాగభూషణం గుప్తా, ప్రభుత్వ ఆస్పత్రి మానసిక వైద్యనిపుణుడు డాక్టర్ విశాల్‌తో పాటు రోగులకు ప్రతి రోజు సేవలు చేస్తున్న నర్సింగ్ విద్యార్థులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యదర్శి శిరీషా, జేసీస్ రెట్ వింగ్ ఛైర్మన్ పోల మీర, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ పంకజం, సూపరింటెండెంట్ శ్రీదేవి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



లారీలో తాళ్లతో బంధించి కుక్కి తరలిస్తున్న పశువులు

మూగ వేదన

ఒకే లారీలో 55 పశువుల తరలింపు

ఊపిరాడక మూడు పశువుల మృతి

మద్నూర్, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్ నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని గోవధశాలకు అక్రమంగా తరలిస్తున్న పశువులను కామారెడ్డి జిల్లా మద్నూర్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. గుట్టుగా తరలిస్తున్న లారీ ముసుగును పోలీసులు తీయడంతో పశువులు (లేగదూడలు) కనిపించాయి. వాటిని మధ్యప్రదేశ్‌లోని బిదిసా గ్రామ పశువుల సంత నుంచి కొనుగోలు చేసి 55 పశువులను హైదరాబాద్ తరలిస్తున్నారు. లారీలో ఊపిరాడకపోవడంతో మూడు లేగదూడలు మృతి చెందాయి. వీటిని చూసిన స్థానికులు ఆందోళనకు దిగారు. పోలీసులు పశువులను తరలిస్తున్న వారిపై నమోదు చేశారు.



ఊపిరాడకపోవడంతో లారీలో మృతి చెందిన మూడు లేగదూడలు

అంతంపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

భిక్కనూరు, న్యూస్‌టుడే: వినాయక చవితి పండుగ కావడంతో ఆ కుటుంబం ఉదయాన్నే నిద్ర లేచింది. తమ స్వగ్రామానికి వెళ్లాలనే ఆనందంతో ఆ ఇల్లాలు పనులన్నీ త్వరగా చక్కబెట్టింది. భర్తను, పిల్లలను సిద్ధం చేసింది. అంతకుముందు రోజే గణనాథుని పూజ కోసం కొనుగోలు చేసిన సామగ్రిని ఒక బస్తాలో సర్దింది. పూజమీద కూర్చున్నప్పుడు వేసుకోవడానికి దుస్తులు, ఆభరణాలను కూడా సర్దేసుకుంది. అమ్మా! మనం తాతయ్య ఇంటి వద్ద ఆదివారం వరకు ఉందామంటూ కుమారుడు అడిగితే సరేలే అక్కడికెళ్లాక చూద్దామనడంతో పిల్లలు ఎగిరి గంతేశారు. ఒకవైపు స్వగ్రామానికి వెళ్తున్నామని, అంతకుమించి వినాయకచవితి కావడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇంటికి తాళం వేసి ద్విచక్రవాహనంపై వారి స్వగ్రామానికి బయలుదేరారు. వారికేం తెలుసు మరో 30 నిమిషాల్లో మృత్యువు కబలిస్తుందని. వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా వచ్చిన కారు వెనుకవైపు నుంచి ఢీకొట్టడంతో తల్లి, కుమారుడు అక్కడికక్కడే దుర్మరణం పొందగా భర్త, కుమార్తెలు తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు.

అతివేగంగా వచ్చిన ఒక కారు ఇద్దరి ప్రాణాలు తీసింది. మరో ఇద్దరిని తీవ్రగాయాలు పాలు చేసి కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. ఉపాధ్యాయ కుటుంబంలో పెను విషాదాన్ని నింపిన ఈ ఘటన భిక్కనూరు మండలం అంతంపల్లి సమీపంలోని జాతీయరహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. అమ్మన్నగారి సురేశ్‌కుమార్-శారద ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు. సురేశ్‌కుమార్ మెదక్‌జిల్లా తొనిగండ్ల. ఆయన అదే జిల్లాలోని కాట్రియల్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇక శారద భిక్కనూరు బాలికల ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురిలిగా పని చేస్తున్నారు. వీరికి శ్రీహిత్, శ్రీనిధి ఉన్నారు. పిల్లల చదువుల నిమిత్తం చాలా రోజులుగా కామారెడ్డి పట్టణంలో నివాసముంటున్నారు. కుమారుడు కామారెడ్డిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో 4వ తరగతి, కుమార్తె 2వ తరగతి చదువుతోంది. వినాయకచవితి పండుగ కోసం స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. వీరి వాహనం అంతంపల్లి సమీపంలోకి రాగానే వెకనవైపు నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో వారంతా రోడ్డు కిందకు ఎరిగిపడ్డారు. శారద(41), ఆమె కుమారుడు శ్రీహిత్(11) అక్కడికక్కడే దుర్మరణం పొందారు. భర్త సురేశ్, కుమార్తె శ్రీనిధిలకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కామారెడ్డి డీఎస్పీ ప్రసన్నరాణి, సీఐ కోటేశ్వర్‌రావు, ఎస్సై రాంబాబు, కృష్ణమూర్తి ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. తల్లి, కుమారుడి మృతదేహాలను శవపంచనామా కోసం కామారెడ్డికి తరలించారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి పంపించారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ఫజలుద్దీన్ సలాంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై పేర్కొన్నారు.



శారద మృతదేహం



రోడ్డు పక్కకు దూసుకెళ్లిన కారు



శ్రీహిత్ మృతదేహం



సంఘటన స్థలంలో ద్విచక్ర వాహనం

భార్య ధ్యానమే..

ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఉపాధ్యాయుడు సురేశ్‌కుమార్ ఒకవైపు స్పృహ కోల్పోతున్నప్పటికీ తన భార్య, పిల్లలేరంటూ సైగలు చేయడం స్థానికులను కలచివేసింది. అప్పటికే అచేతనంగా ఉన్న భార్య శారద, కుమారుడు శ్రీహిత్ మృతదేహాలను చూసి వారికేం కాలేదు కదూ అంటూ తల్లడిల్లడం అందరితో కన్నీళ్లు పెట్టించింది. గణపతి పూజ సామగ్రి, దుస్తులు మరో పక్క పడిపోయాయి. పూజ కోసం కట్టుకోవడం కోసం తీసుకెళ్తున్న చీరనే ఆమె మృతదేహంపై కప్పాల్సి వచ్చింది. ఘటన స్థలానికి చేరుకున్న బంధువులు కన్నీరు మున్నీరుగా రోదించారు. భర్త సురేశ్‌కుమార్, కుమార్తె శ్రీనిధిలను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. శారద, ఆమె కుమారుడు శ్రీహిత్ అంత్యక్రియలను బంధు, మిత్రుల అశ్రునయనాల శుక్రవారం సాయంత్రం పూర్తి చేశారు.

ఉప్పొంగిన వాగులు

(మొదటి పేజీ తరువాయి) పోటెత్తింది. భారీగా నీరు గోదావరిలో కలుస్తోంది. చిన్న చిన్న మత్తడుల్లో సైతం నీరు ఉరకలేస్తోంది.

ఈ ఏడాది ఇప్పటి వరకు వర్షపాతం

సాధారణం కంటే ఎక్కువ: రెంజల్

సాధారణ వర్షపాతం: నవీపేట, మాక్లూర్, బోధన్, కోటగిరి, రుద్రూర్, వర్ని.

సాధారణం కంటే తక్కువగా: మిగతా 20 మండలాలు.

రబీపై చిగురించిన ఆశలు

మొన్నటి వరకు ఖరీఫ్ కూడా గట్టెక్కదనుకొన్న సమయంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు వ్యవసాయానికి ఊతమిస్తున్నాయి. ఇప్పుడేసిన పంటలే కాదు.. రబీ సీజన్‌కూ సరిపడా నీటిని అందించేందుకు భరోసా ఇస్తున్నాయి. జిల్లాలో భారీ ప్రాజెక్టులైన శ్రీరాంసాగర్, నిజాంసాగర్ జలాశయాల్లోకి వరద నీరు వస్తుండడం, మంజీర, గోదావరి నదులు ఉప్పొంగుతున్నాయి. ప్రస్తుతమున్న నీటినిల్వతో మధ్య తరహా ఎత్తిపోతలైన గుత్ప, అలీసాగర్ ప్రాజెక్టులతో వీలైనంత ఆయకట్టుకు నీటిని తోడుకోవచ్చు. అంతేకాకుండా నవీపేట, రెంజల్, ఎడపల్లి, నిజామాబాద్ గ్రామీణం, మాక్లూర్, నందిపేట, ఆర్మూర్, బాల్కొండ, జక్రాన్‌పల్లి, వేల్పూర్ మండలాల పరిధిలో గోదావరి నీటితో చెరువులను పూర్తిగా నింపుకొనే వీలుంది. దీంతో భూగర్భజలాలు కూడా సమృద్ధిగా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

లెక్క.. పక్కా

(మొదటి పేజీ తరువాయి) ఆందోళన కల్గిస్తోంది. ఈ పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ భూ దస్త్రాల ప్రక్షాళన అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి లొసుగులు సరిదిద్దడంతో పాటు కమతాల లెక్కలను పక్కాగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్న దృఢ సంకల్పానికి వచ్చారు. పకడ్బందీగా ప్రక్షాళన చేస్తే సుమారు 80 శాతానికి పైబడి భూ వివాదాలు పరిష్కారం జరిగి లక్షల మంది రైతులు ఊరట చెందడం ఖాయం. ఇదే అంశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం ప్రగతి భవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన భూ సమగ్ర సర్వే సమీక్షలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. భూ సమగ్ర సర్వే చేపట్టి దస్త్రాల పరిశీలన ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కొనసాగనుంది.

జిల్లాలో మొత్తం గ్రామాలు	: 444
మొదటి విడతలో రెవెన్యూ శాఖ పరిశీలన కొనసాగిస్తున్న గ్రామాలు	: 233
మొత్తం రెవెన్యూ ఖాతాలు	: 1,57,006
ఇప్పటికే పూర్తయిన గ్రామాలు	: 120
పరిశీలన పురోగతిలో ఉన్న గ్రామాలు	: 113
పరిశీలించిన ఖాతాలు	: 1,03,386
లొసుగులు ఉన్నవి	: 66,107
రెండో విడత పరిశీలన కొనసాగనున్న గ్రామాలు	: 211
రెవెన్యూ ఖాతాల సంఖ్య	: 1,05,000

జిల్లాలో పరిస్థితి

రెవెన్యూ శాఖ ఇప్పటికే భూ యజమానుల ఇళ్ల వద్దకెళ్లి దస్త్రాల్లో లొసుగులను గుర్తించే ప్రక్రియ చేపట్టింది. సెప్టెంబరు 15 నాటికి ఈ కార్యక్రమం మొత్తం పూర్తయ్యే ఆస్కారం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ లోపు ప్రభుత్వం భూ దస్త్రాల ప్రక్షాళనను పెద్ద ఎత్తున లాంఛనంగా చేపట్టనున్న నేపథ్యంలో సేకరించిన సమాచారంతో ఈ కార్యక్రమం సాఫీగా విజయవంతంగా ముగిసే ఆస్కారం ఉన్నట్లు రెవెన్యూ ఉన్నతాధికారులు చెబుతున్నారు. సర్వేకు సంబంధించి విధివిధానాలు రాలేదని, వచ్చినా ఇవి పహాణీలో ఉన్న 31 అంశాలకు లోబడి ఉంటాయని, దీంతో కార్యక్రమం విజయవంతం అవుతుందని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టరు రవీందర్‌రెడ్డి చెబుతున్నారు.

ఇప్పటికే గుర్తించారు

ముఖ్యమంత్రి కేసీఆర్ తెరపైకి తీసుకువచ్చిన భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం తరహాలో జిల్లా రెవెన్యూ అధికార యంత్రాంగం భూ దస్త్రాల పరిశీలన కార్యక్రమాన్ని జులై 15న ప్రారంభించింది. భూ యజమానుల ఇళ్ల వద్దకే వెళ్లి పరిశీలిస్తున్నారు. పహాణీకి సంబంధించి 31 అంశాలను సమగ్రంగా నింపుతున్నారు. ఇందులో ఒకటి నుంచి 15 అంశం వరకు అత్యంత కీలకమైనవి. వీటిలో లొసుగులు కారణంగా పలు భూ వివాదాలు తెరపైకి వచ్చి, ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోక నానుతున్నాయి. మొదటివిడతలో శనివారం నాటికి 1,03,386 రెవెన్యూ ఖాతాలను పరిశీలించగా 66,107 లొసుగులు వెలుగులోకి వచ్చాయి. భూ సర్వే నంబర్లలో తప్పులు, భూ యజమానుల పేర్లు గందరగోళంగా ఉండటం, భౌతికంగా ఉన్న భూమికి, దస్త్రాల్లో ఉన్న లెక్కలకు తేడా ఉండటం, ఇంటి పేర్లలో తప్పులు, భూ స్వరూపం, స్వభావం వివరాల్లో గందరగోళం ఇలా పలు లొసుగులు రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చాయి.



నెమలి వాహనంపై గణనాథుడు

నిజామాబాద్ నగరంలోని రాజస్థాన్ భవన్‌లో...



కామారెడ్డిలో...



కామారెడ్డిలో ఏర్పాటు చేసిన మండపం





విచిత్ర వేషధారణతో..

వక్రతుండ మహాకాయ..!

మండపాల్లో కొలువుదీరిన గణనాథులు

విఘ్నరాజా వినాయకా.. నమోనమామి.. వక్రతుండ మహాకాయ.. అంటూ గణనాథుడిని జిల్లా ప్రజలు భక్తిప్రపత్తులతో కొలిచారు. వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో గణపతిని ఘనంగా ఊరేగించారు. విభిన్న రూపాల్లో ఏకదంతుడిని మండపాల్లో ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సాహంగా యువకులు, చిన్నారులు వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. శనివారం విశేష హోమాలు జరిపారు. స్వామివారికి గరిక, అర్చనలు, మంగళహారతులు సమర్పించారు. ఉభయ జిల్లాల్లో అంతటా సందడి నెలకొంది.

- న్యూస్‌టుడే, జిల్లా బృందం



రథంపై..



ఆదిత్య వినాయక సంఘం ఆధ్వర్యంలో

అష్టగణపతులు... విష్ణుమూర్తి చుట్టూ ప్రదక్షిణలు





విభిన్న ఆకృతుల్లో మండపాలు









II వందల కొబ్బరికాయలతో



స్కూటీపై ..




బోధన్‌లో...



ముప్కాల్: బ్రదర్స్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో...



వెల్మల్‌లో ఏర్పాటు చేసిన మట్టి గణపతి



గణపతికి లడ్డూ తినిస్తున్న పార్వతి దేవి...



గుర్రం బండిపై సవారీ



కమ్మర్‌పల్లిలో ...



బ్రహ్మపురిలో...



వేంపల్లి: ఊయలలో కొలువుదేరుతూ..



కామారెడ్డిలో...



కామారెడ్డిలో ఊరేగింపు



కామారెడ్డిలో...



మండపానికి తరలుతున్న త్రిముఖ విఘ్నేశ్వరుడు



శ్రీ జవహర్ కిసాన్ గణేష మండలి ఆధ్వర్యంలో

గాల్లో దీపం భావిపౌరుల ఆరోగ్యం

▲ కొరవడిన ఆరోగ్య పర్యవేక్షణ

▲ విద్యాలయాల్లో కానరాని వైద్య పరీక్షలు

▲ తాజా సంఘటనలతో పరిస్థితి తేటతెల్లం

న్యూస్‌టుడే, బోధన్ పట్టణం

■ 2014 జనవరి 7న.. పిట్లం కేజీబీవీలో ఓ బాలిక ప్రసవించి, పిండాన్ని కిటికీలో నుంచి బయట పడేయడంతో స్థానికులు గుర్తించి బాధ్యులను తేల్చారు. ఈ ఘటన ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చర్చనీయాంశమైంది.

■ తాజాగా మరో విద్యాలయంలో విద్యార్థిని గర్భం దాల్చడం కలకలం రేపింది. ఈ ఘటనలో కారకులెవరన్నది పక్కనపెడితే విద్యార్థిని గర్భం దాల్చిన సంగతి నాలుగు నెలలుగా విద్యాలయ అధికారులు గుర్తించలేకపోవడమే విస్మయానికి గురి చేస్తోంది.

జాతీయ సంపదలో కీలకమైనది మానవ వనరులే. సమాజానికి సమర్థమైన మానవ వనరులు అందించడానికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, వైద్యానికి ప్రాధాన్యమిచ్చి వేలాది కోట్ల రూపాయలు వ్యయీకరిస్తున్నాయి. కానీ ఖర్చవుతున్న నిధులు.. అమలు చేస్తున్న విధానాలు కిందిస్థాయి సిబ్బంది సమన్వయ లేమితో బుట్టదాఖలవుతున్నాయి. ముఖ్యంగా విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన కొరవడుతోంది. సరైన పర్యవేక్షణ లేక వారి ఆరోగ్య భద్రత గాల్లో దీపంలా మారింది. అందుకు ఉదాహరణలే ఇటువంటి ఘటనలు. ఆ విద్యార్థినిని సరిగా పర్యవేక్షించి ఉంటే ప్రాథమిక దశలోనే సమస్యను గుర్తించడానికి ఆస్కారముండేది. తల్లిదండ్రులకు దూరంగా ఉండి చదువుకునే వసతిగృహాల విద్యార్థుల విషయంలోనైనా ప్రత్యేక దృష్టి సారించ లేకపోతున్నారు.



బోధన్ కేజీబీవీలో అల్మారాలో నిల్వ ఉంచిన మాత్రలు

● సాధారణ పాఠశాలల్లో ప్రతి మూడు నెలలకోసారి వైద్యాధికారులు విద్యార్థులకు సంపూర్ణ వైద్య పరీక్షలు నిర్వహించాలి.

● పరీక్షల సమయంలో విద్యార్థుల ఎత్తు, బరువు, రక్తం పాయింట్లు నమోదు చేయాలి.

● ఆరోగ్య లోపాలను బట్టి చికిత్స అందిస్తారు. తీవ్రంగా ఉంటే మెరుగైన వైద్యానికి సిఫారసు చేస్తారు. ఈ విధానంలో ప్రాథమిక స్థాయిలోనే దీర్ఘకాలిక జబ్బులను గుర్తించేందుకు ఆస్కారముంటుంది.

● గురుకులాల్లో ఒక నర్సును నియమిస్తారు. ఏఎన్ఎం విద్యార్థులకు తలెత్తే ఆరోగ్య సమస్యలకు ప్రథమ చికిత్స అందిస్తారు. సమస్య తీవ్రతను బట్టి సమీప ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయిస్తారు. ● బాలికల విషయంలో మాత్రం ప్రత్యేక దృష్టి ఉంటుంది. వారి నెలసరి తేదీలను నమోదు చేసి ఆయా రోజుల్లో వారిని పర్యవేక్షిస్తారు. ఒకవేళ గడువులోగా రాకపోతే విద్యాలయానికి నెలకోసారి వచ్చే వైద్యాధికారికి చూపిస్తారు. అవసరమైతే ఆస్పత్రికి తీసుకెళ్లడానికి సిఫారసు చేస్తారు.

విద్యా వ్యవస్థలో వివిధ రకాల విధానాలు అమలవుతున్నాయి. ఊర్లో ఇంటి వద్దే ఉండే పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు, బాలికలకు కస్తూర్బాలు, ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. కొన్ని మార్పులతో అన్నింటిలోనూ విద్యార్థుల సంరక్షణ కోసం ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలు నిర్దేశించారు. అవేంటో పరిశీలిస్తే..

వైద్యులు రాలేదు



రెండేళ్ల కిందట వరకు నెలకోసారి వైద్యులు వచ్చి పరీక్షలు నిర్వహించేవారు. తరువాత రాలేదు. నిరుడు రెండుసార్లు వచ్చిన వైద్యాధికారులు టీకాలు, మాత్రలు ఇచ్చారు. అంతకుమించి వైద్య పరీక్షలేవీ అందలేదు. అనారోగ్యం చేస్తే ఏఎన్ఎం మాత్రలు ఇస్తున్నారు. ఎక్కువైతే ఆస్పత్రికి తీసుకెళ్తున్నారు.

- ప్రియాంక, గంగోత్రి, 9వ తరగతి, కేజీబీవీ, బోధన్

మూడు నెలలకోసారి సందర్శించాలి

వైద్యులు మూడు నెలలకోసారి విద్యాలయాలను సందర్శించేలా ప్రణాళిక చేసుకోవాలి. అయితే ఆర్బీఎస్‌కే రావడంతో ఈ పరీక్షల బాధ్యత వారికి వెళ్లింది. పైగా ఆరోగ్య కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యతలు పెరిగాయి. ఎంఆర్ టీకా కార్యక్రమం తరువాత పాఠశాల వైద్యంపై దృష్టి సారిస్తాం.

- డాక్టర్ విద్య, ఉపవైద్యాధికారి, బోధన్

జరుగుతున్నది ఇదీ..

◆ విద్యార్థులకు సంపూర్ణ వైద్య పరీక్షలు పూర్తిగా నిలిచిపోయాయి. జవహర్ బాల ఆరోగ్య రక్ష ఉన్నప్పుడు వైద్యాధికారులకు నిర్ణీత తేదీలను ప్రకటించి ఆరోజు తప్పనిసరిగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించేలా చూసేవారు. ఇది రద్దు చేసి ఆర్బీఎస్‌కే అమల్లోకి తీసుకొచ్చాక మండలస్థాయి వైద్యాధికారుల పరీక్షలు నిలిచిపోయాయి.

◆ ఆర్బీఎస్‌కేలో 0-18 ఏళ్ల విద్యార్థులను పరీక్షించడానికి క్లస్టర్‌కు ఒక బృందం చొప్పున నియమించారు. ఇద్దరు వైద్యులు, ఒక ఫార్మాసిస్టు, ఒక ఏఎన్ఎం కలిసి రోజుకు 125 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలి. నాలుగు 'డీ'ల పేరిట.. పుట్టుకతో వైకల్యం, విటమిన్ లోపం, వ్యాధులు, ఎదుగుదలలో లోపం వంటివి పరీక్షిస్తారు. ఇది సుదీర్ఘ ప్రక్రియ. కానీ ఈ ఆర్బీఎస్‌కే ఉందని చెప్పి రోజువారీ ఆరోగ్య పర్యవేక్షణను గాలికొదిలేశారు.

◆ కేవలం ఏవైనా టీకా కార్యక్రమాలు ఉంటేనే ఆరోగ్య సిబ్బంది దర్శనమిస్తున్నారు. విద్యాలయాల పరిధిలోని ఏఎన్ఎంలు సైతం కనీసం కన్నెత్తి చూడటం లేదు. కొన్ని చోట్ల ఏఎన్ఎంలు తమ పరిధిలోని పాఠశాలలకు ఐరన్ మాత్రలు ఇచ్చి మమ అనిపిస్తున్నారు.

ఉభయ జిల్లాల్లో

ప్రభుత్వ పాఠశాలలు 2500

విద్యార్థులు 2.50 లక్షలు

బీసీ వసతిగృహాలు

బాలుర- 10

విద్యార్థులు- 954

బాలికల- 11

విద్యార్థులు- 952

ఎస్సీ వసతిగృహాలు

బాలుర- 46

విద్యార్థులు- 4056

బాలికల- 12

విద్యార్థులు- 1460

కేజీబీవీలు : 49

విద్యార్థులు: 7950

నెలకోసారి పరీక్షలు నిర్వహిస్తే..

ఆర్బీఎస్‌కే ప్రారంభమై ఏడాదిన్నరవుతోంది. ఇంకా వారికి నిర్దేశించిన విద్యార్థుల్లో సగం మందిని కూడా పరీక్షించ లేదు. ఈ బృందం వచ్చే వరకు విద్యార్థుల ఆరోగ్యాన్ని గాలికి వదిలేశారు. అదే నెలకోసారి పరీక్షలు నిర్వహిస్తే కలిగే లాభాలు..

▲ ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లోని విద్యార్థుల కుటుంబాల నేపథ్యం ఎక్కువ మంది పేదలే ఉంటారు. వారికి ఆరోగ్యంపై అవగాహన అంతంత మాత్రంగానే ఉంటుంది. నెలకోసారి పరీక్షలతో వారిలో ఆరోగ్య సూత్రాలపై అవగాహన పెంచొచ్చు.

▲ బాలికల్లో ప్రధానంగా పౌష్టికాహార లోపంతో రక్తహీనత సమస్య ఉంది. వారి శరీరంలో వచ్చే మార్పులు, హార్మోన్ల ప్రభావంతో నెలసరి ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. ప్రతి నెల వైద్య పరీక్షలతో వారి ఇబ్బందులను చెప్పుకోవడానికి ఆస్కారముంటుంది.

▲ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేలా అవగాహన పెంచొచ్చు.

▲ దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించచ్చు. సమస్య తీవ్రమయ్యేలోపు చికిత్స అందించవచ్చు.


ఒక బాలిక గర్భం దాల్చి నాలుగు నెలలవుతున్నా గుర్తించ లేకపోయారంటే విద్యాలయాల ఆరోగ్య, వైద్య సిబ్బంది పనితీరు ఏమేర ఉందో అర్థం చేసుకోవచ్చు. విద్యాలయాల నిర్వహణలో చదువుతోపాటు వారి ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు నిర్దేశించింది. ఈ మేరకు యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ వైద్య శిబిరాలు నిర్వహించాలి. కానీ ఎక్కడా విద్యా, వైద్యశాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు కనిపించట్లేదు. అందుకు ఈ ఉదాహరణలే నిదర్శనం.

➠ బోధన్ మండలం అమ్దాపూర్ కేజీబీవీలో మొత్తం 195 మంది విద్యార్థినులున్నారు. ఇక్కడికి వైద్యాధికారి వచ్చి విద్యార్థులకు సంపూర్ణ వైద్య పరీక్షలు నిర్వహించి రెండేళ్లవుతోంది. నిబంధనల ప్రకారం నెలకోసారి రావాల్సి ఉంది. నులి పురుగుల దినోత్సవం వంటి ప్రత్యేక రోజుల్లోనే వైద్యాధికారులు, వారి సిబ్బంది వచ్చి వెళ్తున్నారు.

➠ బాన్సువాడ గిరిజన బాలుర వసతిగృహంలో 195 మంది చదువుకుంటున్నారు. విద్యాసంవత్సరం ఆరంభమై మూడు నెలలు కావస్తున్నా విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించే వారు పత్తా లేరు. పిల్లలు చర్మవ్యాధులతో బాధపడుతున్నారు.

➠ బాన్సువాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 567 మంది విద్యార్థులున్నారు. బాలురు 297, బాలికలు 270 మంది ఉన్నారు. ఇక్కడ ఈ ఏడాదితోపాటు గత విద్యా సంవత్సరంలోనూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించలేదు. పిల్లలకు అనారోగ్యం తలెత్తితే ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లి చూపిస్తున్నారు.

➠ కామారెడ్డి సమీకృత బాలికల వసతిగృహంలో 218 మంది వసతి పొందుతున్నారు. వీరికి సైతం నెలకోసారి వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నా వైద్యులెవరూ రావడం లేదు.



విద్యాలయాల్లో పిల్లల అనారోగ్య వివరాలు నమోదు చేసే రిజిస్టర్

చౌట్‌పల్లిలో పూజలు



పూజలు చేస్తున్న బంగారు నవనీత దంపతులు

చౌట్‌పల్లి(కమ్మర్‌పల్లి), న్యూస్‌టుడే: కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లిలోని ప్రఖ్యాతిగాంచిన కోటిలింగేశ్వరస్వామి దేవాలయాన్ని ఉభయ జిల్లాల మహిళా శిశు సంక్షేమ దివ్యాంగుల ప్రాంతీయ బోర్డు అధ్యక్షురాలు బంగారు నవనీత- సాయిలు దంపతులు శనివారం సందర్శించారు. కోటిలింగేశ్వరస్వామి ఆలయంలోని ప్రత్యాంగిరదేవికి ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు ప్రణవేశ్వరి, గంగాప్రసాద్ దీక్షిత్ పాల్గొన్నారు.

ఆరు దేశాల్లో తట్టు మరణాలు

బోధన్ పట్టణం: ప్రపంచంలో ఇంకా ఆరు దేశాల్లో తట్టుతో పిల్లలు మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ అలెన్ సీ ఒయూ తెలిపారు. బోధన్ పట్టణంలో ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత్, ఇథియోపియా, కాంగో, నైజీరియా, ఇండోనేషియా, పాకిస్థాన్ దేశాల్లో తట్టు ప్రభావం అధికంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే డబ్ల్యూహెచ్‌వో టీకా కార్యక్రమాలు అమలు చేయిస్తోందన్నారు. దేశంలో తమతోపాటు యునిసెఫ్, రెడ్‌క్రాస్, లయన్స్‌క్లబ్, వ్యాధుల నిర్మూలన సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టినట్లు పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో అపోహలతో టీకా వేసుకోవడం లేదన్నారు. ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం కార్యక్రమ విజయవంతానికి సహకరించాలని కోరారు. ఉపవైద్యాధికారి విద్య, జిల్లా ఆరోగ్య అవగాహన అధికారి వేణుగోపాల్, వైద్యాధికారి ఆయేషా, పర్యవేక్షకురాలు నిర్మల, యాదమ్మ, ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చక్రపాణి ఉన్నారు.



టీకా కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ అలెన్

ఆట నోటి మాటతోనే

గ్రామీణ స్థాయిలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించే క్రీడలు నిర్లక్ష్యం బారిన పడుతున్నాయి. గత రెండేళ్లుగా చేస్తున్నట్టుగానే ఆట మొదలు పెట్టకుండానే అయిన వారితో జోన్, జిల్లా జట్లను ఎంపిక చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. నిధులు లేవనే సాకుతో నచ్చిన వారినే ఆటల్లోకి తీసుకుంటున్నారు. ఈ వ్యవహారంతో గత కొన్నేళ్లుగా గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు అన్యాయం జరుగుతూనే ఉంది. ఈనెల 31లోపు అన్ని మండలాల్లో అంతర పాఠశాలల్లో మండల క్రీడలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాలలో ఇందల్‌వాయిలో మాత్రమే ముందడుగుపడింది. మూడు, నాలుగు మండలాల్లో క్రీడలపై సమావేశం జరిగినా మిగతా మండలాల్లో కనీసం ఊసేలేదు.


– న్యూస్‌టుడే, బాన్సువాడ పట్టణం



బాన్సువాడలో గత ఏడాది నిర్వహించిన క్రీడా పోటీలో పాల్గొన్న విద్యార్థినులు(పాత చిత్రం)

నిజామాబాద్ జిల్లాలో మొత్తం ప్రాథమిక 776, ప్రాథమిన్నత 138, ఉన్నత 259 పాఠశాలలున్నాయి. ఇందులో మొత్తం సుమారు లక్ష మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలు 250 ఉన్నాయి. ఇందులో సుమారు 60వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.

కామారెడ్డి జిల్లాలో 830 ప్రాథమిక, 217 ప్రాథమికొన్నత, 314 ఉన్నత పాఠశాలలున్నాయి. ఇందులో సుమారు 78 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలు 198 ఉండగా ఇందులో 46వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.



మండల స్థాయిలో సాగని క్రీడలు

నేరుగా జోన్, జిల్లా జట్ల ఎంపికకు సిద్ధం అయిన వారికే చోటు

నిర్వహణ ఎలా:

మండల స్థాయిలో పాఠశాలల మధ్య పోటీలను నిర్వహించాలి. అక్కడ ప్రతిభ చూపిన విద్యార్థులను జోన్‌కు ఎంపిక చేయాలి. జోనల్ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లాకు ఎంపిక చేయాలి. కానీ మండల స్థాయిలో మూడే క్రీడలను తీసుకున్నారు..జిల్లాలో మాత్రం 10 అంశాల్లో క్రీడాకారులను ఎంపిక చేస్తున్నారు. ఆట ఆడకుండానే అయా వ్యాయామ ఉపాధ్యాయుల ప్రతిపాదనలతోనే జరుగుతోంది. ఈ క్రీడల నిర్వహణకు మండల, జిల్లా స్థాయిలో నిధులను ప్రభుత్వం ఇవ్వడం లేదనే కారణంతో ఎవరికి నచ్చినట్టు వారే క్రీడాకారులను ఎంపిక చేసుకోవడంతో ప్రతిభకు బదులు పరపతితోనే అంతా జరిగిపోతోందనే ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి.

గత ఏడాది సగమే

ఉమ్మడి జిల్లాలో గత ఏడాది అంతర పాఠశాలల మండల క్రీడలు 15 మండలాలకే పరిమితం చేశారు. కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ, నాగిరెడ్డిపేట్, గాంధారి, ఎల్లారెడ్డి, మద్నూర్, పిట్లం మండలాల్లోనే నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ అర్బన్, ఆర్మూర్ గ్రామీణంలతో పాటు బోధన్, కమ్మర్‌పల్లి, వర్ని, వేల్పూర్, బాల్కొండ, డిచ్‌పల్లి, సిరికొండ మండలాల్లో క్రీడలు నిర్వహించారు. మిగతా సగం కంటే ఎక్కువ మండలాల్లో క్రీడలు నిర్వహించలేదు. జోనల్‌స్థాయి అంటే రెండు మండలాలకు కలిపి నిర్వహించే క్రీడకారులకు పంపించి క్రీడలను మమ అనిపించారు. అనంతరం జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయికి క్రీడాకారులను ఎంపిక చేశారు. కొన్ని మండలాల్లో నాలుగైదు ఏళ్లుగా మండల క్రీడలు నిర్వహించడం లేదు. దీంతో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు అన్యాయం జరుగుతోంది. కొత్తగా క్రీడాకారులు వెలుగులోకి రావడం లేదు.

మండల క్రీడలు


కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్


జిల్లా స్థాయిలో..

కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, హ్యాండ్‌బాల్, సాఫ్ట్‌బాల్, ఫుట్‌బాల్, హాకీ, సెపక్‌తక్రా, అర్చరీ, అథ్లెటిక్స్











నిర్లక్ష్యం ఎందుకు..

ప్రతి ఏడాది మండల స్థాయిలో పాఠశాలల్లో క్రీడలను నిర్వహించి ప్రతిభను వెలికి తీయాలనే ప్రభుత్వ లక్ష్యం తొలి దశలోనే నీరుగారిపోతోంది. పాఠశాల స్థాయి క్రీడలకు రూ.2వేలను ఇచ్చేవారు. .అదీ ఇవ్వడం లేదు. జిల్లాలోని అన్ని మండలాలలో క్రీడలను నిర్వహించాలంటే రూ.2-4లక్షలు ఖర్చు అవుతుంది. ఈ మొత్తం ప్రభుత్వానికి పెద్ద భారం కాదు..అయినా పట్టించుకోవడం లేదు. గత నాలుగైదేళ్లుగా తూతూ మంత్రంగా క్రీడల నిర్వహణ సాగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖాధికారులు కూడా తమకేం సంబంధం లేనట్టు చూస్తున్నారు. దీంతో క్రీడల నిర్వహణ లేకుండానే జోనల్, జిల్లా జట్లను ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపిస్తున్నారు. ఆ తర్వాత షరామామూలుగానే ఫలితం నామమాత్రంగా ఉంటోంది.

క్రీడలు ప్రారంభం కాలేదు

మండల క్రీడలు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. కొన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించారు. రెండు, మూడు రోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఈనెల 31లోపు క్రీడలు నిర్వహించాలని చెప్పాం. వచ్చే మాసం నుంచి జోనల్‌స్థాయికి ఎంపిక చేసి జిల్లాస్థాయికి పంపించాల్సి ఉంటుంది. మండలస్థాయిలో సమావేశాలు నిర్వహించి క్రీడలు త్వరగా నిర్వహించుకోవాలి. **-వెంకట్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి, కామారెడ్డి**

జిల్లాల్లో క్రీడాకారులు

క్రీడ	కబడ్డీ	ఖోఖో	వాలీబాల్	త్రోబాల్	సాఫ్ట్‌బాల్	హ్యాండ్‌బాల్	హాకీ	ఫుట్‌బాల్	సెపక్‌తక్రా	అర్చరీ
నిజామాబాద్	25,000	28,000	27,000	200	700	250	1100	150	150	25
కామారెడ్డి	15,000	13,000	18,000	150	300	100	400	100	100	50

మొదలైన ప్రాంతీయస్థాయి ఖోఖో పోటీలు

ఆరు క్లస్టర్ల నుంచి పాల్గొన్న 54 నవోదయ పాఠశాలల క్రీడాకారులు

నిజాంసాగర్, న్యూస్‌టుడే: నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో శనివారం ఉదయం ప్రాంతీయస్థాయి ఖోఖో పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పోటీలను నిజాంసాగర్, ఆదిలాబాద్ నవోదయ పాఠశాలల ప్రిన్సిపాళ్లు శేఖర్‌బాబు, చక్రపాణి, తహసీల్దార్ నాగరాజ్‌గౌడ్, ఎంపీడీవో రాములునాయక్, ఎంఈవో బలిరాం రాథోడ్, నిజాంసాగర్ పంట కాలువల ఛైర్మన్ గంగారెడ్డి, నిజాంసాగర్, అచ్చంపేట సర్పంచులు రాజు, మణెమ్మ ప్రారంభించారు. పోటీలు ఈనెల 28 వరకు కొనసాగనున్నాయి.



నృత్యం చేస్తున్న కరీంనగర్ క్లస్టర్ విద్యార్థినులు

54 నవోదయ పాఠశాలల క్రీడాకారులు

ఖోఖో పోటీలు అండర్-14, అండర్-17, అండర్-19 మూడు విభాగాలలో బాలికల, బాలుర విభాగాలలో కొనసాగాయి. పోటీలలో పాల్గొనేందుకు శ్రీకాకుళం, కరీంనగర్, కర్నూలు, మండియా, షిమోఘా, బీజాపూర్ క్లస్టర్లు పాల్గొన్నాయి. ఒక్కో క్లస్టర్ నుంచి పది నవోదయ పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీలన్నింటిలో 410 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇవీ క్లస్టర్‌లోని నవోదయ పాఠశాలలు..!

శ్రీకాకుళం: ఈస్ట్‌గోదావరి-1, ఈస్ట్‌గోదావరి-2, వెస్ట్‌గోదావరి, కృష్ణ, గుంటూరు, యానం, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం

కరీంగనగర్: మెదక్, అదిలాబాద్, నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్, మహబూబ్ నగర్.

కర్నూల్: ప్రకాశం-1, ప్రకాశం-2, నెల్లూర్, అనంతపూర్, కర్నూల్, చిత్తూర్, కడప, కరైకల్, పుదుచ్చేరి.

మండియా: బెంగుళూరు అర్బన్, బెంగుళూరు రూరల్, తుమ్‌కూర్, మండియా, చిక్కబల్లపూర్, మైసూర్, హసన్, చామ్‌రాజ్‌నగర్, కొడగు

షిమోగా: షిమోఘా, సౌత్ కెనరా, ఉడిపి, నార్త్‌కెనరా, హవేరి, దావన్‌గిరి, చిత్రదుర్గా, బెల్‌గమ్, చిక్‌మగ్‌ళూర్, దర్వాడ్ .

బీజాపూర్: గడగ్, కొప్పోల్, రాయచూర్, యాద్‌గిరి, గుల్బర్గా-2, బీదర్, బీజాపూర్, బాగల్‌కోట్, బెల్లారీ నవోదయ పాఠశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ముగింపు వేడుకల్లో ఎంపీ బీబీ పాటిల్ హాజరు కానున్నారని తెలిపారు. ప్రాంతీయస్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు వచ్చే నెల 2 నుంచి జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారని ప్రిన్సిపల్ శేఖర్‌బాబు తెలిపారు.



ప్రాంతీయస్థాయి పోటీలలో పాల్గొన్న బీజాపూర్, కర్నూల్ క్రీడాకారులు



పోటీలలో తలపడుతున్న కరీంనగర్, షిమోగా క్రీడాకారులు

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం

ప్రతిభ

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజెల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్కల స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు — మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్ష శాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja <u>staked</u> Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Q&A Award, Reward మధ్య తేడా..?

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was <u>to be</u> punished.
3) He is liable <u>to be</u> punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted <u>to be</u> a patriot.
2) You have to develop proper instructions <u>to be</u> given to it.
3) They are <u>to be</u> get the same place.
4) Two chlorine atoms has <u>to be</u> an s-p bond.
5) To be or not <u>to be</u> is the problem.
6) Do you like <u>to be</u> let alone?



7) Cause <u>to be</u> done.
8) Right <u>to be</u> elected and hold office.
9) If the United Nations is <u>to be</u> a universal organisation in the true sense.
10) Who are accepted <u>to be</u> a legal personality.
11) The proposition seems <u>to be</u> unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are <u>awards</u>. Rewards are things given to people for their <u>particular achievements</u>.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) <u>While</u> her sister <u>was singing</u>, she <u>was dancing</u>.


Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని
ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందింది దేశం.


✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!







విదేశం... విశేషం!

దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహాసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్
జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.

✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలా లంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాబాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- **బి. రాజేశ్వర్,** పొన్కల్

జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారి పోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.



- **ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- **జి.డి.ఆర్. పట్నాయక్,** ఖమ్మం

మన శక్తి కన్నా చాలా సార్లు సహనం మంచి ఫలితాల్ని ఇస్తుంది
- ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Qualification = యోగ్యత
● నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!

టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట


అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH
2. FOREHEAD
3. WORM

- **ఎం.వి.కృష్ణసమీరా,** బెంగళూరు

అక్షరాల బొమ్మ



జవాబులు: **చిలిపి ప్రశ్న:** మొదటి అక్షరం! **అవే పదాలు :** 1. నునుపు 2. నుదురు 3. పురుగు

సమస్యల పరిష్కారానికి డిమాండ్

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయటంతో పాటు క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకులు డిమాండు చేశారు. శనివారం బీసీ సంఘం జిల్లా కార్యాలయంలో యువజన విభాగం కార్యవర్గ సమావేశం జరిగింది. ఆ విభాగం జిల్లా అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వెంకులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అనంతరం రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ..బీసీ కార్పొరేషన్ ద్వారా నిధులు విడుదల చేసి అర్హులైన వారికి యూనిట్లు మంజూరు చేయాలన్నారు. నిరుద్యోగుల్ని దృష్టిలో ఉంచుకొని ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా నాయకులు కోయడి నర్సింలు, రామ్మోహనచారి, సత్యనారాయణ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం: బీసీ యువజన విభాగం నూతన కమిటీ ఏర్పడింది. జిల్లా అధ్యక్షుడిగా రమేశ్‌గౌడ్‌ను ఇదివరకు ఎన్నుకోగా తాజాగా పూర్తి కమిటీని ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులుగా సతీష్, కిషన్, పెంటాగౌడ్, ప్రధాన కార్యదర్శి కె.కిషన్, కార్యదర్శులుగా రవి, సురేష్, నరేష్, నరేందర్, కోశాధికారి సుభాష్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా నరేశ్, రాజేందర్, స్వామిగౌడ్, నవీన్, శ్యాంసుందర్, లింబాద్రి, వరుణ్, గణేశ్, వెంకట్, స్వామిగౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరికి నియామకపత్రాలను అందజేశారు. జిల్లాలో బీసీ యువజన సంఘాన్ని బలోపేతం చేసేలా పని చేయాలని సూచించారు.



బీసీ యువజన కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న వెంకులు

ఆరుతడి వరి సాగులో మెలకువలు

ఈ సేద్య విధానంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలు, పరిశీలించుకొని లాభనష్టాలు బేరీజు వేసుకొని రైతులు అవలంబించాల్సి ఉంటుందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పద్ధతి నాటు వేసే పద్ధతి కన్నా ముందు రైతులందరూ ఆచరించిన పాత విధానమే. ప్రస్తుతం సాధారణ పద్ధతిలో వరి సాగు చేయాలంటే నీటి వనరులైన చెరువులు, కాలువల నుండి నీటి కోసం ఎదురు చూడటం, కూలీల డిమాండ్ ఎక్కువగా ఉండటం, నారు ముదిరిపోవటం వంటి సమస్యలు తీవ్రమవుతుండటం వల్ల ఏరోబిక్ వరి సాగు ప్రాముఖ్యత సంతరించుకుంది.

ఆరుతడి వరి సాగు వలన లాభాలు

విత్తన మోతాదు ఎకరానికి 10 నుంచి 12 కిలోలు సరిపోతుంది.

నాటు వేసే పద్ధతి లేకపోవటం వలన కూలీల ఖర్చు తగ్గుతుంది.

తొలకరి వర్షాలను వినియోగించుకొని విత్తనాన్ని సకాలంలో విత్తుకోవచ్చు. పైరు సాధారణ పద్ధతిలో కన్నా పదిరోజులు ముందుగానే కోతకు వస్తుంది. సాధారణ పద్ధతి కన్నా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది. మొక్కలకు గాలి, వెలుతురు ధారాళంగా సోకి చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సుడిదోమ, పాముపొడ తెగులు ఈ విధానంలో ఆశించవు.

ఈ విధానంలో ముఖ్యమైన వెసులుబాటు ఏమిటంటే వర్షాలు సమృద్ధిగా కురిసి, నీటి వనరులు నిండగానే మడిలో నీరు నిలవ గట్టి మాములు పద్ధతికి మార్చుకోవచ్చు

మొలకగా పెరిగి కోత వరకు ఉంటుంది. కాబట్టి స్థాన బలంతో మొక్క ఆరోగ్యంగా, బలంగా పెరిగి పైరుపై పడిపోదు. బెట్టకు గురయ్యే అవకాశాలు తక్కువ.

దమ్ము అవసరం ఉండదు. కాబట్టి నేల భౌతికస్థితి మార్పులకు గురికాదు. సల్ఫైడ్ ఇంజూరి తలెత్తే అవకాశం ఉండదు. అంతేకాక నీరు నిల్వ ఉండదు. వాతావరణంలోని మీథేన్, నైట్రస్ఆక్సైడ్ వంటి హానికర విషవాయువులు ఉత్పత్తి కావు.



ఖరీఫ్‌లో సకాలంలో పంట కోతలు పూర్తవుతాయి. రబీలో సకాలంలో ఇతర ఆరుతడి పంటలు విత్తుకోవచ్చు

ఆరుతడి వరి సాగులో అవరోధాలు

విత్తనం మొలిచిన తొలిదశలో వర్షాల మధ్య అంతరం ఎక్కువగా ఉంటే లేత మొక్కలు చనిపోయి, పొలంలో ఖాళీలు ఏర్పడతాయి. అంతేకాక వర్షాభావ పరిస్థితుల్లో బెట్టకు గురి అవుతాయి. ఇలాంటి సందర్భాల్లో పిచికారీ ఎరువులు మంచి ఫలితాన్ని ఇస్తాయి

ఆరుతడి వరి సాగు పద్ధతిలో ఇనుము ధాతులోపం ఎక్కువగా వస్తుంది. ఈ లోపాన్ని గుర్తించి అన్నభేధి పిచికారీతో సవరించుకోవాలి. లేదంటే పిలకల సంఖ్య తగ్గిపోతుంది

మరో ప్రధానమైన సమస్య కలుపు. ఈ విధానంలో కలుపు సమస్య చాలా ఎక్కువ. విత్తిన వెంటనే 35 గ్రాముల ఆక్సాడయార్జిల్ కలుపు మందును గానీ, విత్తిన 34 రోజుల లోపల 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్‌ను గానీ 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారీ చేయాలి. మొలిచిన 20 రోజుల లోపు కలుపు ఎక్కువగా ఉంటే ఎకరాకు 80 -100 మి.లీ. బిస్‌పైరిబ్యాక్ సోడియంను పిచికారీ చేసి అన్ని రకాల కలుపు మొక్కలను సమర్థవంతంగా నిర్మూలించవచ్చు

చౌడు భూములలో ఈ విధానం అమలు చేయలేం.

– న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు

కౌలు రైతులు రుణ అర్హత కార్డులు పొందాలని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఎవరైనా రైతులు ఇతరుల భూమిని కౌలు, బటాయి పైన సాగు చేస్తే గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి అర్జీ ఇస్తే దానిని పరిశీలించిన తదుపరి మండల తహసీల్దారు కౌలుదారుకు రుణ అర్హత కార్డును మంజూరు చేస్తారు.

ఈ కార్డు పొందిన కౌలుదారు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట నష్టపరిహారం, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీ పనిముట్లు, బ్యాంకులో పంట రుణం పొందవచ్చు.

ఈ కౌలుదారు రుణ అర్హత కార్డు ఒక పంట కాలానికి మాత్రమే వర్తిస్తుంది. రెండో పంట కొరకు నవీకరణ చేయించుకోవచ్చు.

భూమి యాజమాని, కౌలుకు భూమిని ఇవ్వడం వల్ల, భూమి పై కౌలుదారుకు ఎటువంటి యాజమాన్య హక్కులు వర్తించవు.

కౌలు రుణ అర్హత పత్రం ద్వారా రైతు తన పంటను మార్కెట్‌లో విక్రయించడానికి వీలవుతుంది.

కౌలుదారు బ్యాంకు ద్వారా పంట రుణం పొందుటకు అర్హుడు.

పంట భీమా కౌలుదారునికే వర్తిస్తుంది.

ఈ కార్డు పొందటానికి గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈషా).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

యోగమంత్ర (ఉ.6:00)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
హోమియో (మ.2:00)
ఆయుష్ (మ.2:30)
అందరికి ఆరోగ్యం (మ.3:00)
బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, **ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్)** – ఫ్రాన్స్ తెంపుర & యెకిసావ్బ చికెన్ నూడుల్స్, **ఉ.9.30: గోరుముద్దలు** – టమాటో కోకోనట్ సూప్, **ఉ.11.00: బాబాయ్ హోటల్** – వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, **ఉ.11.30: సూపర్ చెఫ్** - దొండకాయ చట్నీ & అవకాడో చపాతీ రోల్, **మ.12.00, రా.8:30: సూపర్ భీమ్** - గేమ్‌షో, **మ.1.00: అతిథి** - ఇంటింటి నేస్తం, **మ.1.30, రా.10.30: ఆహారవీధిలో** - ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.2.00: చోటా చెఫ్** - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, **మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు** - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, **మ.2.45: పదండి విందుకు** – ప్రముఖ రెస్టారెంట్‌లో, **మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్** – సఫేద్ చికెన్, **మ.3.30: మా ఊరి రుచులు** – బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, **సా.5.00: స్నాక్స్** – బ్రెడ్ దహీ వడ, **రా.7.00: మమ్మీస్ కిచెన్** – జొన్న దోస, **రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్)** – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, **రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో** – అవకాడో క్రీప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం**, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: ప్రసన్న గణపతి సిద్ధా దేవాలయం, ఓమాహా, అమెరికా, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి**, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం**, 01-00 ఈటీవీ 360°, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక**, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది?** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360°, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి**, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

SVBC – **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV – **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై...జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు – ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: **అఆ**, మధ్యాహ్నం: 12-00 ఈవెంట్ – **అప్సరా అవార్డ్స్ రిపీట్**, 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్- 2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

మా – **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/o సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని – **ఉదయం:** 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: **రెబల్.**

HBO – ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, మధ్యాహ్నం:01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, సాయంత్రం: 05-08 సూసైడ్ స్క్వాడ్, రాత్రి: 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

STAR MOVIES – ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడ్‌గాస్కర్, మధ్యాహ్నం: 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, సాయంత్రం:04-50 టామ్ యమ్ గూంగ్ 2, రాత్రి:07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

WB – ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, మధ్యాహ్నం: 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, సాయంత్రం: 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

జీ సినిమా – ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, మధ్యాహ్నం: 02-31 వివాహ్, సాయంత్రం: 06-04 ధమాల్, రాత్రి: 09-00 ఫిర్ హేరా ఫేరీ.



నిజామాబాద్ నగరంలో మరో భూ ఆక్రమణ వెలుగు చూసింది. నాగారం శివారులో రూ.60 లక్షలు విలువ చేసే 1.20 ఎకరాల భూమిలో కొందరు వ్యక్తులు అక్రమంగా ప్లాట్లు చేసి విక్రయించారు. ఇటీవల రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెలుగు చూసింది. దీంతో తక్షణమే సదరు భూమిలోని హద్దురాళ్లను తొలగించారు. అనంతరం ఆ భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. ఓ పార్టీ నేత ఈ భూమిని తన ఆధీనంలో ఉంచుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. పూర్తి నివేదిక అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు.

ప్రభుత్వ భూమినే కాజేశారు!

1.20 ఎకరాల భూమిలో అక్రమంగా ప్లాట్లు

ఆలస్యంగా గుర్తించి స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు

నివేదిక అనంతరం చర్యలు: ఆర్డీవో

న్యూస్‌టుడే - నిజామాబాద్ నేరవిభాగం

ప్రభుత్వ భూముల ఆక్రమణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రహంగా ఉన్న సంగతి తెలిసిందే. మియాపూర్ భూకుంభకోణం తర్వాత ప్రభుత్వ భూముల ఆక్రమణలపై అధికారులు నిఘా ఉంచారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ ఆర్డీవో వినోద్ కుమార్ నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ భూములపై సర్వే జరిపించారు. దీంట్లో భాగంగా నాగారం శివారులోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల సమీపంలో కొందరు వ్యక్తులు విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాచేసినట్లు వెలుగు చూసింది. 1984, 1985 సర్వే నంబర్లలో మొత్తం 1.20 ఎకరాల భూమిని కబ్జా చేసి ప్లాట్లుగా మార్చినట్లు గుర్తించారు. ఇటీవల సంబంధిత ప్రదేశాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించారు. పక్కాగా ప్రభుత్వ భూమిగా గుర్తించి అందులో వేసిన హద్దురాళ్లను తొలగించారు. అనంతరం ఆ భూమి మొత్తాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు.

రూ.60 లక్షల పైమాటే..

దాదాపు ఎకరంన్నర స్థలం కబ్జాకు గురైంది. ఈ భూమి ప్రస్తుత మార్కెట్ విలువ గజానికి రూ.6-రూ.8 వేలు పలుకుతోంది. ఈ లెక్కన కబ్జాకు గురైన స్థలం విలువ రూ.60 లక్షలు పైబడి ఉంటుందని అంచనా. ఇందులో కొన్ని ప్లాట్లను విక్రయించినట్లు సమాచారం. మరికొన్ని ప్లాట్లను అమ్మకానికి పెట్టగా విక్రయాలు జరుగలేదని తెలుస్తోంది.

ఓ పార్టీ నేత పనేనా?

ఈ భూమి కబ్జాకు సంబంధించి ఓ పార్టీ నేత హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. కొందరు వ్యక్తులు ఈ స్థలాన్ని కబ్జా చేయగా తెరవెనుక నుంచి ఇతను నడిపించినట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా ఈ స్థలం తమ ఆధీనంలో ఉన్నట్లు సదరు నేత అధికారుల దృష్టికి మౌఖికంగా తీసుకెళ్లాడు. అయితే సంబంధిత పత్రాలు తీసుకురమ్మని అధికారులు చెప్పగా తీరా వెనక్కి తగ్గినట్లు వినికిడి. ఒకరోజు గడువు ఇచ్చినా ఎటువంటి పత్రాలు తీసుకరాకపోవటంతో స్థలాన్ని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోనికి తీసుకున్నారు.

విచారణ చేపట్టిన అధికారులు

విలువైన ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేశారనే విషయమై రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. నిజానికి ఆ స్థలంలో ఎవరు కబ్జాలో ఉన్నారు? ఎవరు ప్లాట్లు చేసి విక్రయించారు? ఏవైనా పత్రాలు ఉన్నాయా? అనే కోణంలో విచారణ చేపడుతున్నారు. పూర్తి నివేదిక అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ ఆర్డీవో వినోద్ కుమార్ తెలిపారు. కబ్జాకు పాల్పడిన వ్యక్తులు ఎవరైనా సరే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



కబ్జాకు గురి కాగా తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్న స్థలం

ఏళ్లుగా కళ్లు మూసుకున్నారు

వాస్తవానికి ఈ స్థలాన్ని గత కొన్నేళ్ల కిందట కబ్జా చేసినట్లుగా సమాచారం. అప్పట్లో తమ పార్టీ అధికారంలో ఉండటంతో ఆ నేత అధికారాన్ని అడ్డం పెట్టుకొని కబ్జా చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నెమ్మదిగా తప్పుడు పత్రాలు సృష్టించి వెంచర్‌గా మార్చి ప్లాట్లను విక్రయించినట్లు తెలుస్తోంది. తాజా సర్వేలో ఈ బండారం బయటపడింది. అయితే గతంలో పనిచేసి వెళ్లిన అధికారులకు దీనిపై సమాచారం ఉన్నా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, పైగా పరోక్షంగా సహకరించారనే విమర్శలున్నాయి.

అంతర్జాతీయ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



గెలుపొందిన షీల్డ్‌తో క్రీడాకారులు

వినాయక్‌నగర్, న్యూస్‌టుడే: త్రోబాల్ క్రీడలో జిల్లా నుంచి ముగ్గురు అంతర్జాతీయ జట్టుకు ఎంపిక కావటం జిల్లాకే గర్వకారణమని త్రోబాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సురేందర్ ఆనందం వ్యక్తం చేశారు. శనివారం జట్టుకు ఎంపికైన దిలీప్, రాజేష్, అరవింద్‌లను అభినందించారు. దిల్లీలో త్రోబాల్ ఎంపిక క్యాంపులో ఉత్తమ ప్రతిభను కనబరిచినందున అంతర్జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు త్రోబాల్ క్రీడలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. 20 మందిలో తుది జట్టులో 14 మంది ఎంపికకగా అందులో జిల్లా వాసులు ముగ్గురు ఉన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28 నుంచి 30 వరకు మలేషియాలో జరిగే త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ జట్టులో ఎంపికైన వీరిని యువత ఆదర్శంగా తీసుకొని, ఇతర క్రీడల్లో అంతర్జాతీయ జట్లల్లో స్థానం పొందే విధంగా శ్రమించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో త్రోబాల్ క్రీడా సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి నాంచారి శ్రీనివాస్, పీఈటీ సంతోష్ ఠాకుర్, డీఎస్ యువసేన నాయకులు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీలోకి స్వల్పంగా ఇన్‌ఫ్లో

పోచంపాడ్, (మెండోరా): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఎస్సారెస్పీ జలాశయంలోకి స్వల్పంగా వరద నీరు వచ్చి చేరుతున్నట్లు ప్రాజెక్టు ఈఈ రామారావు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 4800 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుందని పేర్కొన్నారు. పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1068.80 అడుగులు ఉంది. ప్రాజెక్టులో ప్రస్తుత నీటినిల్వ 26.645 టీఎంసీలు. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 90 టీఎంసీలు. గతేడాది ఇదే రోజు ప్రాజెక్టులో 1074.30 అడుగుల (38.076 టీఎంసీలు) నీరు నిల్వ ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం బాబ్లీ ప్రాజెక్టు గేట్లు తెరిచిన (జూన్ 1వ తేదీ) నుంచి ఆగస్టు 26 వరకు 18.676 టీఎంసీల నీరు వచ్చి చేరిందని ఈఈ తెలిపారు.